# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 121 | బుధవారం 30 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3


## డిగ్రీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.160కోట్లు

**ఉపముఖ్యమంత్రిని కలిసి విన్నవిం చినా పరిష్కారానికి నోచని సమస్య**

**ఇప్పటికే రెండుసార్లు కళాశాలల బంద్**

**ప్రాక్టికల్స్ బహిష్కరణ, పరీక్షలకు దూరం**

వివరాలు 2లో




ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏళ్లుగా విడుదల చేయకపోవడంతో డిగ్రీ కళాశాల ల యాజమాన్యాలు ఆందోళనలు నిర్వహించడంతోపాటు ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించాయి. అయినా ప్రభుత్వం స్పందించ దం లేదు. టోకెన్లు ఇచ్చి నెలలు గడుస్తున్నా బకాయిలు అందకపోవడంతో అటు యాజమాన్యాలు, పరీక్షలు నిలిచిపోవడంతో ఇటు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 62 డిగ్రీ కళాశాలలు ఉండగా, అందులో 12 ప్రభుత్వ, 50 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. 2024–25 విద్యా సంవత్సరం ముగిసింది. ఇప్పటికే కళాశాలలకు గత నాలుగేళ్లుగా సుమారు రూ.100కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రావాల్సి ఉండగా, 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి మరో రూ.60కోట్లు బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. పాత బకాయిలకు సంబంధించి 2023 డిసెంబరులో ట్రెజరీశాఖ టోకెన్లు జారీ చేయగా, ఈ-కుబేర్‌లో ఉన్నాయి. ఈ బకాయిలు నేటికీ అందకపోవడంతో కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బకాయిలు విడుదల కోసం పలుమార్లు ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసి విన్నవించగా, చెల్లింపులపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. దీంతో చేసేదిలేక యాజమాన్యాలు ఇప్పటికే రెండుసా ర్లు కళాశాలల బంద్ నిర్వహించడంతోపాటు ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలను బహిష్కరించాయి. అయినా విద్యాశాఖ మంత్రి అయిన సీఎం రేవంత్‌రెడ్డి కళాశాలల బకాయిలపై స్పందించకపోవడంతో యాజమాన్యాలు ఎవరికి చెప్పుకోవాలో

## 'భూభారతి'తో భూ సమస్యల పరిష్కారం



భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలకేం ద్రంలో సోమవారం సాయంత్రం భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భూములను నమ్ముకుని సా గు చేస్తున్న రైతులకు అన్యాయం జరగదని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. జిల్లాల విభజన శాస్త్రీయ పద్ధతిలో జరగలేదని, రాజకీయ అ వసరాల కోసం విభజించారని ఆరోపించారు. పరిపాలన సౌలభ్యంకోసం, ప్రజల కోసం కొత్త జిల్లాలు ఏర్పడాలి కానీ బలమైన రాజకీయ నా యకుల ప్రాంతాన్ని చీల్చడానికే కేసీఆర్ జిల్లాలు ఏర్పాటు




# ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బ్యాంకులు సంపూర? మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, స్వరా?ంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పని చేస్తూనే.. 2029కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా ద ృష్టి పెట్టామని, వీటన్నింటికీ బ్యాంకులు సహకారం అందించాలన్నారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 6,60,000 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను సీఎం ఆవిష్కరించారు. అలాగే 2024-25లో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన సీఎం.. వంద శాతం లక్ష్యాలను అధిగమించి, దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు వారిని అభినందించారు. అలాగే 2025-26 లక్ష్యాలను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. ఏరంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు బ్యాంకులు అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు.

**రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయి**

**వచ్చే నాలుగేళ్లలో సంపద సృష్టి, ఇంటికో పారిశ్రామికవేత్త, పేదరిక నిర్మూలనపై దృష్టి**

**పీపీపీ విధానం విస్తృతంగా అమలు**

**పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలి**

**మత్స్యకారులకు నేరుగా రుణాలివ్వాలి**

**డ్వాక్రా, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఎదుగుదలకు సాయం చేయాలి**

**రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ భేటీలో సీఎం**

**2025-26కు 6.60 లక్షల కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల**

**లక్ష్యాన్ని అధిగమిస్తామన్న బ్యాంకర్లు**

## ఇది దేశ సమగ్రతపైనే దాడి




## విజయవాడకు వెళుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



**టీడీపీ నేత దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకకు వెళ్లనున్న రేవంత్**

**గత వారం రేవంత్ నివాసానికి వెళ్లి పెళ్లికి ఆహ్వానించిన దేవినేని ఉమా**

**వివాహ వేడుకలో చంద్రబాబును రేవంత్ కలిసే అవకాశం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఏపీలో పర్యటించనున్నారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆయన బెజవాడకు వెళ్లనున్నారు. రేపు ఉదయం 9.15 గంటలకు రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు విజయవాడ సమీపంలోని కానూరులో ఉన్న ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకుంటారు.

# బకాయిలు ఎప్పుడిచ్చేనో?

అర్థంకాక ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. దీంతో ఉన్నత విద్యకు దూరమవుతున్నామని విద్యార్థులు బావురుమంటున్నారు. మరో పక్క అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు, భవన యజమానులకు అద్దెలను యాజమాన్యాలు బకాయిపడ్డాయి. ఇదిలా ఉంటే దోస్త్ (తెలంగాణ డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస)తో డిగ్రీలో 2023-24 విద్యా సంవత్సరంతో పోల్చితే 2024-25లో అడ్మిషన్లు తగ్గడం కళాశాలల యాజమాన్యాలను ఆందోళనపరుస్తోంది. విద్యార్థులు తగ్గడం, అరకొరగా వచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో, కళాశాలలను ఎలా నడపాలో అర్థం కావటంలేదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సీఎం చొరవతీసుకొని బకాయిలను విడదల చేసి, పరీక్షలు జరిగేలా చూడాలని కళాశాలల యజమానులు, విద్యార్థులు కోరుతున్నారు.

**వచ్చే నెల 15కు పరీక్షలు వాయిదా** కళాశాలల బంద్ చేపట్టడంతోపాటు ప్రాక్టికల్స్ పరీక్షలను ప్రైవేట్ కళాశాలలు బహిష్కరించాయి. అయి నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. దీంతో యాజమాన్యాలు ఈ నెలలో యూనివర్సిటీ పరిధిలో జరగాల్సిన థియరీ పరీక్షలకు దూరంగా ఉన్నాయి. ఈ నెల 11 నుంచి జరగాల్సిన 2, 4, 6వ సెమిస్టర్‌తోపాటు, బ్యాక్‌లాక్ పరీక్షలను ఎంజీయూ మే 15కు వా యిదా వేసింది. అయితే సకాలంలో జరగాల్సిన పరీక్షలు వాయిదా పడటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

**ఏళ్లుగా అందని ఎంటీఎఫ్, ఆర్‌టీఎఫ్** ప్రభుత్వం విద్యార్థులకు ఎంటీఎఫ్, ఆర్‌టీఎఫ్ కింద ఉపకార వేతనాలు ఇస్తుంది. మెయింట్‌నెన్స్ ఆఫ్ ట్యూషన్ ఫీజు(ఎంటీఎఫ్) కింద విద్యార్థికి నెలకు రూ.500చొప్పున, 10 నెలలకు రూ.5,000 ఇస్తుంది. ఆ ఫీజు విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో జమచేస్తుంది. ఎంటీఎఫ్ రెండేళ్లుగా విద్యార్థులు అందడం లేదు. అదే విధంగా రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు (ఆర్‌టీఎఫ్) కింద సైన్ విద్యార్థులకు రూ.12వేలు, ఆర్ట్స్ విద్యార్థులకు రూ.9వేలు కళాశాల ప్రిన్సిపాల్ అకౌంట్‌లో ప్రభుత్వం జమ చేస్తుంది. ఇది నాలుగేళ్లుగా రావడంలేదని కళాశాలల నిర్వాహకులు చెబుతున్నారు.

**తగ్గిన అడ్మిషన్లు** ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 50 ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో 30వేల సీట్లు ఉన్నాయి. 2024 విద్యా సంవత్సరంలో మొదటి ఏడాదిలో సుమారు 6వేల మంది విద్యార్థులు చేరారు. 12 కళాశాలల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయి. 30 కళాశాలల్లో కేవలం 30మంది మాత్రమే చేరారు. దీంతో కళాశాలలకు వచ్చే ఫీజురీయింబర్స్‌మెంట్ తక్కువగా ఉంటుంది. వచ్చే అరకొర రీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయకపోవడంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందని యాజమాన్యాలు చెబుతున్నాయి. చివరికి అటెండర్లకు, విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిర్వాహకులు వాపోతున్నారు.

**డిప్యూటీ సీఎం హామీ ఇచ్చినా** ఉమ్మడి జిల్లాలో 62 డిగ్రీ కళాశాలలు ఉండగా, వాటిలో 50 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిలు సుమారు రూ.100కోట్లు రావాల్సి ఉంది. తాజాగా ముగిసిన విద్యా సంవత్సరానికి సంబంధించి రూ.60కోట్ల బకాయిలు ఉన్నా యి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం గా రూ.160కోట్ల బకాయిలు ఉండగా, వీటి ని చెల్లించాలని గత ఏడాది అక్టోబరులో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ను కళాశాలల యజమానులు కలిసి విన్నవించారు. దీంతో గత ఏడాది నవంబరులో నే వాటిని చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తిరిగి నవంబరులో డిప్యూటీ సీఎంను యజమానులు కలవగా, డిసెంబరులో చెల్లించేందుకు హామీ ఇచ్చారు. డిసెంబరులో కలవగా, ఈ ఏడాది జనవరిలో చెల్లిస్తామని చెప్పారని, అయినా నేటికీ బకాయిలు విడుదల చేయలేదని యాజమాన్యాలు వాపోతున్నాయి. టోకెన్లు ఇచ్చి నెలలు గడుస్తున్నా బకాయిలు అందలేదని దీంతో కళాశాలల బంద్ చేపట్టడంతోపాటు, ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలకు దూరంగా ఉన్నామని యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. అయినా ప్రభుత్వంలో చలనం లేదని వాపోతున్నాయి.

చెల్లిస్తే ఇబ్బందులు ఉండవు : బి.సూర్యనారాయణరెడ్డి, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి. నాలుగేళ్లుగా రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో పైసలు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం. అప్పు తెచ్చి కళాశాలలు నడుపుతున్నాం. డిప్యూటీ సీఎం ద ృష్టికి సమస్యను తీసుకెళ్లాం. రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని రెండు, మూడుసార్లు ఆయన హామీ ఇచ్చారు. 2023లో రూ.25కోట్ల బకాయిలకు ట్రెజరీశాఖ టోకెన్లు ఇచ్చిం ది. వాటిలో కొంతమందికి రూ.లక్ష, రూ.50వేలు వ చ్చాయి. కొంతమందికి అసలు రాలేదు. సంవత్సరాల తరబడి ఫీజులు రాకపోతే కళాశాలలు ఎలా నడపాలో ప్రభుత్వమే చెప్పాలి. గత్యంతరం లేక ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తే పరీక్షల నిర్వహణకు సహకరిస్తాం.

**వెంటనే బకాయిలు చెల్లించాలి** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.4500కోట్ల స్కాలర్‌షిపలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాసగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి దేవరకొండ ఆర్డీవో కార్యాలయం ఎదు ట ధర్నా నిర్వ హించారు. అనంతరం ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్య వసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు కంభాలపల్లి ఆనం ద్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాక ర్, బీసీ సంఘం నాయకులు వరికుప్పల శ్రీను, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, ఆంజనేయులు, మోతిలాల్, గణేష్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# విజయవాడకు వెళుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

అక్కడ ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో ఉదయం 10.50 గంటల నుంచి 11.30 గంటల వరకు జరిగే వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం విజయవాడ నుంచి తిరుగుపయనమవుతారు. మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్ చేరుకుంటారు. గత వారం దేవినేని ఉమా హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసి, తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. పెళ్లికి తప్పకుండా హాజరు కావాలని ఆయన సీఎంను ఆహ్వానించారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు దేవినేని ఉమాతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. పార్టీలు మారినప్పటికీ వారి మధ్య స్నేహ బంధం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మిత్రుడి ఆహ్వానం మేరకు రేవంత్ రెడ్డి ఈ వివాహానికి హాజరవుతున్నారు. మరోవైపు, ఈ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరవనున్నారు. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై కలుసుకునే అవకాశం ఉంది.

# ఆర్థిక ప్రగతికి మద్దతివ్వండి

ఆర్థికాభివ ృద్ధిలో విశాఖ అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగానూ అభివ ృద్ధి చెందుతోందని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అమరావతిని వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు ద ృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయంతో మత్స్యకారులు నష్టపోతున్నందున వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని కోరారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అదుతేాలు సాధించవచ్చునని చెప్పారు. దీనికి బ్యాంకర్ల మద్దతు చాలా అవసరం అన్నారు. డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు. 2025-26లో నిర్దేశించుకున్న రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించేందుకు క ృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడల్లా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం.. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని తెలిపారు. ఏపీవ్యవసాయరంగ ఆధారితరాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయ రంగానికి అండగా నిలిచామని చంద్రబాబు చెప్పారు.

**సీఎం ఆశయాల మేరకు రుణ ప్రణాళికలు: బ్యాంకర్లు** ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు ఆశయం మేరకు వార్షిక రుణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని సమావేశంలో బ్యాంకర్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక బ ృందాలకు రుణాలు విరివిగా అందిస్తామని, విద్యా, గ ృహనిర్మాణాల విషయంలో ప్రత్యేక ద ృష్టి సారించామని వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, ఎస్ఎల్‌బీసీ ప్రెసిడెంట్ మణిమేఖలై, పలువురు బ్యాంకర్లు, ఆర్బీఐ అధికారులు పాల్గొన్నారు.

**22 శాతం రుణ లక్ష్యం పెంపు** రాష్ట్ర రుణ ప్రణాళిక లక్ష్యం 2024-25లో రూ. 5,40,000 కోట్లు ఉండగా, 2025-26లో 22% అధికంగా రూ. 6,60,000 కోట్లకు పెంచారు. ఇందులో వ్యవసాయరంగ లక్ష్యం రూ. 3,06,000 కోట్లు, ఎంఎసఎంఈ రంగానికి రూ. 1,28,000 కోట్లు ఉండగా, మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ. 4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 2,02,000 కోట్లు రుణ లక్ష్యంగా బ్యాంకర్ల కమిటీ నిర్దేశించింది. 2024-25లో లక్ష్యాన్ని అధిగమించి, రూ. 6,83,672 కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్ల కమిటీ వివరించింది. వార్షిక లక్ష్యంలో ఇది 127% వ ృద్ధి అని తెలిపింది. ఇందులో ప్రాధాన్యత రంగానికి రూ. 4,14,824 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 2,68,848 కోట్లు అందించగా, గతేడాది వ్యవసాయ రంగానికి రూ. 2,64,000 కోట్ల రుణ లక్ష్యంలో 116% వ ృద్ధి సాధించామని, ఖరీఫ్‌లో రూ. 1,69,797కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు రుణాలిచ్చామని బ్యాంకర్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఎంఎస్‌ఎంఈలు రంగానికి భారీఎత్తున రుణ ప్రణాళికఅమలు చేయగా, గతేడాది రూ. 87 వేల కోట్ల లక్ష్యానికి రూ. 95,620 కోట్లు రుణాలు ఇచ్చి, 110% వ ృద్ధి సాధించారు. అయితే వార్షిక రుణ ప్రణాళిక అమలులో ఏటేటా వ ృద్ధి రేటు పడిపోతుడటంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బ్యాంకర్లను ప్రశ్నించారు. 2021-22 లక్ష్యంలో 133%, 2022-23లో 163%, 2023-24లో 138% ఉండగా, 2024-25లో లక్ష్యంలో వ ృద్ధి 127% మాత్రమే ఉండటంపై మంత్రి వివరణ కోరారు.

# 'భూభారతి'తో భూ సమస్యల పరిష్కారం

చేశారని విమర్శించారు. ధరణిలో మ్యు టేషన్ చేయడానికి సవాలక్ష సమస్యలు ఉండేవన్నారు. రాచకొండ ప్రాంతంలో ఎన్నో రకాల భూ సమస్యలు ఉన్నాయని, రైతులకు, పోలీసులు అటవీ అధికారులతో వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రస్తుతం వారి సమస్యలు పరిష్కరించేందుకు క ృషి చేస్తానని అన్నారు. రెవె న్యూ కార్యాలయాల్లో డబ్బులు లేనిదే పని జరగ దనే అపవాదు ఉందని, దానిని రూపుమాపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. గత ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఒక్క ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదు కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కాయని తెలిపారు.

శివన్నగూడెం రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రాచకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని, చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల్లోని ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామన్నారు.

**పేదల సమస్యల పరిష్కారానికే..: నెల్లికంటి** పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం తెచ్చిందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. భూ స్వాములు, పెట్టుబడుదారులకు ఉపయోగపడే విధంగా గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాచకొండలో గిరిజనులు, రైతులు, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు క ృషి చేయాలన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూసమస్యలకు సంబంధించి రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్త చట్టంలో అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించారని తెలిపారు.

**'భూ భారతి'పై అవగాహన అవసరం** మోటకొండూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన అవసరమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ ఆవరణలో సోమవారం భూభారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ఒక్క రూపాయి ఫీజు లేకుడా భూసమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవోలు శేఖర్‌రెడ్డి, క ృషా?రెడ్డి, ఎంపీడీవోలు ఇందిర, తహసీల్దార్లు నాగదివ్య, శ్రీనివాసరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు యెల్లంల సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్, ఏవో రమాదేవి, నాయకులు కొంతం మోహన్‌రెడ్డి, తండ పాండురంగయ్య గౌడ్, జహంగీర్, కొమురయ్య, గుత్త ఉమాదేవి, బచ్చనగోని గాలయ్య, బుజ్జి, యాదవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ఈవీఎంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిషేక్ కుమార్




**ధర్మవరం సత్యసాయి జిల్లా ఏప్రిల్ 29 పల్లె వెలుగు ప్రతినిధి** ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డు గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎంలను సత్యసాయి జిల్లా కలెక్టర్ అభిషేక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నుఅధికారులను అడిగి ఈవీఎం లకుఈవీఎంలకు సంబంధించిన రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ భద్రత చర్యలపై సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈవీఎంలకు సంబంధించి భద్రత ఏర్పాట్లలో రాజీ పడకుండారాజీపడకుండా ఉండాలని అధికారులను కోరారు

# ఇది దేశ సమగ్రతపైనే దాడి

**పర్యాటకుల హత్య అత్యంత హేయం**

**కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతరాగేమే**

**ఎవరికైనా పాక్‌పై ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లాలి**

**జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు**

**పహల్గాం అమరులకు ఘన నివాళి**

**జన సైనికుడి కుటుంబానికి 50 లక్షల సాయం**

పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అతి హేయమని, అది దేశ సమగ్రతపైనే దాడి అని డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పహల్గాం ఉగ్ర దాడిలో మ ృతిచెందిన 26 మంది అమరులను స్మరించారు. ఈ దాడిలో మరణించిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు సోమిశెట్టి మధుసూదనరావుకు ఘన నివాళి అర్పించారు. ఆయన కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. క్రియాశీలక సభ్యత్వ బీమా కింద మరో రూ.5 లక్షలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.పది లక్షల పరిహారం ప్రకటించిందని, ఇంకా ఏమైనా అదనంగా సాయం చేయగలమేమో పరిశీలిస్తామన్నారు. ఉగ్రవాదం జన సైనికుడిని చంపేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు వేటాడి చంపడం అత్యంత హేయం. మధుసూదనరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు కావలి వెళ్లినప్పుడు ఆయన భార్య, పిల్లలు పహల్గాంలో జరిగిన ఘాతుకాన్ని వివరిస్తుంటే హ ృదయం ద్రవించిపోయింది. 'ఉగ్రవాదులు హిందువులనే లక్ష్యంగా చేసుకుని చంపేశారు. మేం ముస్లిం అయితే మమ్మల్ని వదిలివేసేవారు. హిందువుగా పుట్టడం మేం చేసిన పాపమా' అని మధుసూదనరావు భార్య నన్ను ప్రశ్నించారు. కశ్మీర్‌లో అమాయకులపై పేలిన తూటా ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయి. హిందువా? ముస్లిమువా? అని అడిగి మరీ కిరాతకంగా తూటాలు దించిన ఉగ్రవాదులపై ఏమాత్రం కనికరం అవసరం లేదు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడానికి దేశమంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది." అని పవన్ కల్యాణ్ తెలిపారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతరాగేమేనన్నారు. విభిన్న సంప్రదాయాలు, అభిప్రాయాలు ఉండే దేశాన్ని ఏకాభిప్రాయంతో నడపాలంటే ప్రధానమంత్రి స్థాయి వ్యక్తికి ఎంతో కష్టమని, ఆయనకు మన వంతు సహకారం అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఇది ఎన్డీఏ భాగస్వామిగా జనసేన బాధ్యత అని చెప్పారు. "ఇప్పటికి పాకిస్థాన్‌ను మూడుసార్లు ఓడించాం. మనదేశంలో అసలు ఎంతమంది ఏ ముసుగుతో ఉంటున్నారో తెలియని పరిస్థితిలు నెలకొన్నాయి. మనకు సహనం ఎక్కువైంది. మితిమీరిన మంచితనం కూడా దేశానికి మంచిది కాదు." అని పవన్ అన్నారు. దేశంలో యుద్ధ పరిస్థితులు రావొచ్చు.. రాకపోవచ్చునని ఆయనఅభిప్రాయపడ్డారు. "పహల్గాం దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు నీళ్లు ఆపడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. దేశంలో లౌకికవాదం తీరు ఏమీ బాగాలేదు. 26 మందిని మత ప్రాతిపదికన చంపేస్తే.. సోకాల్డ్ సూడో సెక్యులరిస్టులు మాత్రం మతం అడిగి చంపలేదు అంటున్నారు. మధుసూదనరావు భార్య మనకు అబద్ధం చెబుతారా? కొంతమంది భారతదేశంలో కూర్చొని పాక్‌ను ప్రేమిస్తామంటారు. అలాంటి వారు అక్కడికే వెళ్లిపోండి' అంటూ ఘాటుగా స్పందించారు. పాకిస్తాన్ ఏర్పాటు సమయంలో అందర్నీ సమానంగా ఆదరిస్తామని జిన్నా చెప్పారు. కానీ, ఆనాడు పాక్‌లో రెండు కోట్ల మంది హిందువులు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య కొన్ని లక్షలమందికి పడిపోయింది." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్సీ నాగబాబు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

**మీరే జనసేనకు ఇంధనం.. ప్రేరణ** జన సైనికులు, వీర మహిళల ఆశయమే తమ పార్టీకి ఇంధనం, ప్రేరణలని పవన్ కల్యాణ్ అన్నారు. క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన వారితో మంగళవారం సాయంత్రం ఆ పార్టీ ప్రధాన కార్యలయంలో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. "నేను మానవత్వాన్ని నమ్ముతాను. కొన్నిసార్లు కులాలు, మతాల ప్రస్తావన నా మాటల్లో వచ్చినా అంతిమంగా మాత్రం ప్రతి ఒక్కరూ బాగుండాలని కోరుకుంటా. విశ్వకవి గుర్రం జాషువా చెప్పినట్టు... విశ్వ నరుడిగా బతకాలని కోరుకుంటా. కులం, మతం, ప్రాంతం దాటి మనిషిగా బతకాలన్నదే నా ఆశయం." అని ఆయన పేర్కొన్నారు. పార్టీ క్రియాశీల సభ్యత్వ బీమా పరిహార సొమ్ముపెంపు అంశంపై బీమా కంపెనీలతో మాట్లాడుతున్నానని పవన్ తెలిపారు.

# ఆర్డీటీ సేవలు కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలి: సీపీఐ




**పెనుగొండ సత్యసాయి జిల్లా ఏప్రిల్ 29 పల్లె వెలుగు ప్రతి నిధి** ఆర్ డి టి సేవలు కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని సిపిఐ, ఏఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ ఆనంద్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్ మాట్లాడుతూ ఆర్ డి టీ సంస్థ స్థాపించి నేటికీ 56 సంవత్సరాలు అవుతోందని నేటికి జిల్లాలో ఎన్నో కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి:శంకరమ్మ




**మనూర్ తండా సత్యసాయి జిల్లా ఏప్రిల్ 29 పల్లె వెలుగు ప్రతి నిది** మడకశిర మండలం మనూర్ తండాలోని అంగన్వాడి కేంద్రం నందు పోషక పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో జంక్ ఫుడ్ తినడం వల్ల ఊబకాయం ఏర్పడుతుందని ముఖ్యంగా పిల్లలకు టీవీ, సెల్ ఫోన్ చూపెడుతూ ఆహారాలు తినిపించరాదని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## రేపటి నుంచి పాలిసెట్ - 2025 ప్రవేశ పరీక్షలు:చంద్రశేఖర్

**కళ్యాణదుర్గం అనంతపురం జిల్లా ఏప్రిల్ 29 పల్లె వెలుగు ప్రతినిధి** పాలీసెట్ 2025 పరీక్షలను బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశించిన పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నట్లు కళ్యాణదుర్గం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహిస్తారని అన్నారు. పాలిసెట్ దరఖాస్తు చేసుకున్న వారు




పరీక్షలకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ

**గుంతకల్ అనంతపురం జిల్లా ఏప్రిల్ 29పల్లె వెలుగు ప్రతినిధి** ఉగ్రదాడిని నిరసిస్తూ గుంతకల్లులో మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ ఘటనకు కారకులైన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని, మతసామరస్యాన్ని పరిరక్షించాలన్నారు.గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ.. పహల్గాంలో జరిగిన సంఘటన అత్యంత బాధాకరమైందన్నారు.

# బాల్యవివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం

### బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం – మహిళా సంరక్షణ కార్యదర్శులు మాధవి, శ్రీరూప

**దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 29** మండల పరిధిలోని కానగూడూరు, గుడిపాడు గ్రామాలలో సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళా సంరక్షణ కార్యదర్శుల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై మహిళలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కానగూడూరు, గుడిపాడు మహిళా సంరక్షణ కార్యదర్శులు మాధవి, శ్రీరూప మరియు మహిళలు పాల్గొన్నారు.





# కిషోర్ వికాసం పై ఒకరోజు శిక్షణ



**కొత్తపల్లి పల్లె వెలుగు** మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎం, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, పొదుపు వి వో ఎలకు సచివాలయం సి బ్బందులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, ఆధ్వర్యంలో మంగళవారం కిషోర్ ఈ వికాసం కార్యక్రమం పైన ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తపల్లి పీహెచ్సీ డాక్టర్ దీపా నాగవేణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వివాహ వయస్సు వారి ఆరోగ్యం పైన శిక్షణ ఇవ్వడం జరిగింది, అదేవిధంగా 10 నుంచి 20 మంది పిల్లలకు ఒక గ్రూపును క్రియేట్ చేసి ప్రతిరోజు ఒక టీం పైన అవగాహన కల్పిస్తూ మీటింగ్లు జరపలన్నారు మన పరిధిలో బాలవివాహాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే ముందుగానే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా అరికట్టవచ్చు అన్నారు, బాల్య వివాహాలు జరిగినట్లయితే ఆ కుటుంబంలోని తల్లిదండ్రులు తోపాటు పెళ్లికి హాజరైన ఆహ్వానితులపైన మరియు పెళ్ళికొడుకు పురోహితులు కూడా శిక్షకు అర్హులని వివరించడం జరిగింది

# అంతకంతకూ పెరుగుతున్న యాగంటి బసవయ్య



**మంత్రాలయం ఏప్రిల్ 29 ( పల్లె వెలుగు ప్రతినిధి)** సుమారు 90 సంవత్సరాల క్రితం బసవయ్య చుట్టూ ఉన్న స్థంభాల చుట్టూభక్తులు ప్రదక్షిణలు చేసేవారంట ఇప్పుడు బసవయ్య స్థంభాల వరకు పెరిగిపోవడంతో, భక్తులు ప్రదక్షిణ చేయటానికి వీలు లేకుండా పోయింది కలియుగాంతంలో ఈబసవయ్య లేచిరంకెలు వేస్తాడని , బ్రహ్మంగారి కాలజ్ఞానంలో తెలియ జేసారు. మరి పెరుగుతున్న బసవన్నను చూస్తే కలియుగాంతం రానుందా అని భక్తులు ఒకరికొకరు ప్రశ్నలు సందించు కుంటున్నారు. కలియుగం నాలుగు లక్షల ముప్పైరెండు వేల సంవత్సరాలు ఉంటుందట. ఆతర్వాత మళ్ళీ కృతయుగం ఆరంభం అవుతుందా అన్నది ఊహకందని విషయమే మరి.

# తాగునీటి సమస్య లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి





### పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్ని శాఖలు సమన్వయంతో జిల్లాను ప్రగతి పథంలో నిలపాలి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు/(చాట్రాయి): చీఫ్ బ్యూరో ఏప్రిల్ 29: పల్లె వెలుగు** వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. మంగళవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలో చాట్రాయి మండలంలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్య పరిష్కరించాలన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు, మండల అధికారులు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా మరియు మండలాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా సమష్టి కృషి చేసి భాధ్యతతో పనిచేయాలన్నారు. త్రాగునీటి సమస్యలేకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాట్రాయి మండలం అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మండలంలో చేపడుతున్న శ్రీనిధి, బ్యాంకు లింకేజి,వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ పూర్తి వివరాలు ప్రగతిపై అరా తీశారు. మండల అభివృద్ధి ప్రగతిని అధికారులు వివరించగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఎక్కడైనా నిలుపుదల చేస్తే అందుకు తగిన కారణాలు సంబంధిత పింఛన్ దారునికి జేయాలన్నారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అభివృద్ధి అధికార ప్రతినిధి మండలంలో చేపడుతున్న రాయితీలు, పించన్లు, ముద్రాలోన్లు తదితర వివరాలు వివరించారు. గృహనిర్మాణ సంస్థ ప్రతినిధి గృహనిర్మాణ పిఎమ్ఏవై అర్బన్ బిఎల్సి, పిఎమ్ఏవై గ్రామీణ్, తదితర అంశాలు వివరించారు. ఎన్, ఆర్, ఇ జి, ఎస్, ఆధ్వర్యంలో మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల వివరాలను జాబ్ కార్డ్స్, భీమా తదితర అంశాల పై ఆరాతీసి వాటి అమలుపై ఎలాంటి అలసత్యం చేయకూడదని హెచ్చరించారు. మండలంలో చేపడుతున్న రోడ్ల పనులపై , పశువులకు మంచినీటి,ధానా ఏర్పాటుపై ఆరా తీశారు. గతంలో కట్టిన మంచినీటి తోట్టెలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం పారిశుద్యంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుందన్నారు. పంచాయతీ నిధులు రోడ్డు నిర్మాణాలకి ఖర్చు చేయకుండా, త్రాగు నీరు, పారిశుధ్యానికి ఖర్చు చేయాలన్నారు. చెత్త, దోమలతో గ్రామాలు నిండిపోయాయని వాటి నివారణకు ,కాలువల నిర్వహణపై శ్రద్ధ చూపాలని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు, ఆర్డబ్ల్యూఎస్ పై సమీక్షించి నేటికీ చేపడుతున్న పనులపై ఆరా తీశారు. బోర్ వెల్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతీ పంచాయతీలో మెటీరియల్ ఉంచడమే కాకుండా పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలన్నారు. పర్యవేక్షణ లోపం లేకుండా చూడాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పిఆర్, జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కి ప్రత్యేక శిక్షణ కొరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి దృష్టిలో పెట్టుకొని విద్యుత్ పూర్తి స్థాయిలో అందుబాటులో వుండేలా చూడాలని అధికారులకు సూచించారు. పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్.సి. కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఎన్.ఆర్ ఇడి సిఏపి పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ , వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ మరియు ఎంపవర్ మెంట్ శాఖల ప్రగతి నివేదికలపై సమీక్షించి వాటి అమలు పై అధికారులు చిత్త శుద్ధితో పని చేయాలన్నారు, వేసవి దృష్ట్యా మంచినీరు, మజ్జిగ, మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ తల్లికి వందనం పథకం అందేలా చూడాలని విద్యా శాఖాధికారినీ ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లలో బాల బాలికలకు బాలామృతం న్యూట్రిషన్ ఫుడ్ సక్రమంగా అందేలా చూడాలని మహిళా,శిశు సంక్షేమాధికారినీ ఆదేశించారు, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు, అర్హులైన వారికి గృహనిర్మాణము, అర్హులైన ఎస్, సి, బి, సి, మైనారిటీ, కపు కార్పొరేషన్ ద్వారా రుణాలు, వివిధ సంక్షేమ పథకాలు అమలులో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు, ఈ సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి,వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బనవాసి గ్రామంలో మే 1

### వర్చువల్ విధానంలో టెక్స్టైల్ పార్కు ప్రారంభం

### పరిశీలించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 29** ఎమ్మిగనూరు ప్రభుత్వ అతిథి గృహం నందు బనవాసి గ్రామంలో మే 1వ తేదీన వర్చువల్ విధానంలో టెక్స్ టైల్ పార్క్ ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మరియు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి , అనంతరం బనవాసి గ్రామంలో టెక్స్ టైల్ పార్క్ స్థల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు శేష ఫణి , శ్రీనివాసులు , కుమార స్వామి , మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి , జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం



### కిషోరి వికాసం స్పెషల్ సమ్మర్ క్యాంపెయిన్ పై శిక్షణ కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత

**మహానంది,ఏప్రిల్ 29 పల్లె వెలుగు –** బాలికలు,మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతోగానో దోహపడుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో కిషోరి వికాసం స్పెషల్ సమ్మర్ క్యాంపెయిన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కిశోరి వికాసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,కిశోరి వికాస కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా బాలబాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించడంతోపాటు వాటిని ఏవిధంగా పరిష్కరించుకోవాలో సూచనలు,సలహాలు కూడా అందించాలన్నారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే వచ్చే అనర్థాలను వివరించడంతోపాటు వాటిని ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చాటి చెప్పాలన్నారు. మరీ ముఖ్యంగా చట్టాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎం తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైనాన్స్ మేనేజ్మెంట్, బ్యాంక్ అకౌంట్స్, సేవింగ్, కిషోరి బాలికలు ఏ విధంగా ఉపయోగించుకోవాని వివరించారు. ఎంపీహెచ్ ఈ వో హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ.. కిషోరి బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, న్యూట్రిషన్, ఆరోగ్యం గురించి పలు సూచనలు, సలహాలు. చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు,సచివాలయ మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వివోఏలు,తదితరులు పాల్గొన్నారు.



# సుజలస్రవంతి యూనిట్ -2 పునర్ ప్రారంభం

### క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 29** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల పరిధిలో గల నాగలదిన్నె గ్రామ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించామని గ్రామంలో జూనియర్ కాలేజీ సమీపంలో గల ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి సంబంధించిన యూనిట్ 2 ను మంగళవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామ నడిబొడ్డున ఉన్న యూనిట్ -1ను ఇప్పటికే ప్రారంభించి ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఈ పథకం ద్వారా కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల సురక్షిత మంచినీటిని అందిస్తున్నారు. రెండు యూనిట్ల ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ కాసీంవలి ఆధ్వర్యంలో యూనిట్ 2ను ప్రారంభించారు. ఈ యూనిట్ ప్రారంభం పట్ల నాగులదిన్నె గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగులదిన్నె గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు



# గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి. ఎస్ఎఫ్ఐ

### కళాశాల చుట్టూ రక్షణ గోడను ఏర్పాటు చేయాలి. సాయి ఉదయ్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు

**గూడూరు పల్లె వెలుగు: ఏప్రిల్ 29 తారీకు** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి అనంతరం మీడియాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, జిల్లా కమిటీ సభ్యులు ఖాజావలి మాట్లాడుతూ గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా అమ్మాయిలకు సరైన బాత్రూంలు లేక ఇబ్బంది పడుతున్నారు. కళాశాలలో మినరల్ ప్లాంట్ చూడడానికి తప్ప పనిలో లేదు విద్యార్థులకు తాగడానికి సరైన మంచినీరు లేని పరిస్థితుల్లో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా కళాశాల చుట్టూ రక్షణ గోడ లేక అల్లరి వ్యక్తుల నుంచి విద్యార్థులకు హాని జరుగుతుంది. సరైన తరగతులు గదులు లేక బయట కూర్చుని తరగతులు చెప్పాల్సిన పరిస్థితిలో భాగంగా ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లకుమెరుగైనవసతులు కల్పించాలన్నారు



# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుతమైన మార్కులు సాధించిన అయ్యలూరు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు

## ఘనంగా సన్మానించిన ఎస్సై గంగయ్య యాదవ్ గురు రాజా హై స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి.

**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 29 పల్లె వెలుగు:** 2025 మార్చి పదో తరగతి పరీక్ష ఫలితాలలో అదుతేమైన మార్కులు సాధించిన ఈ విద్యార్థులు ఇద్దరు సామాన్య కుటుంబానికి చెందినవారు ఒకరి తల్లిదండ్రులు చిన్న హోటల్ పెట్టుకొని అయ్యలూరు మెట్టమీద కాలం గడుపుతున్నారు. అబ్దుల్ రహిమాన్ గురురాజ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చదువుతున్న అబ్దుల్ రహిమాన్ 600 గాను 590 మార్కులు సాధించారు. అంతేకాకుండా గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన హైదర్ అలీ కు 589 మార్కులు సాధించారు. అయ్యలూరు మెట్టకు చెందిన ఈ విద్యార్థుల ఇద్దరినీ నంద్యాల తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ గంగా యాదవ్ మరియు నజీర్ మరియు ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఇటువంటి ఫలితాలను సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అవరోధించాలని మరియు ఇంతటి మంచి ఫలితాలు సాధించిన విద్యా సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారిని ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరు మెట్ట కు చెందిన ఎస్ బాబి మరియు జమాల్ పెద్దలు పాల్గొన్నారు.

## గతం కంటే ఈ ఏడాది పెరిగిన హుండీ ఆదాయం



**గూడూరు పల్లె వెలుగు:) ఏప్రిల్ 29తారీకు** శ్రీ తిమ్మ గురుడుస్వామి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము 39503 రూపాయలు ఆదాయం పెరిగింది. దేవస్థానం ఈవో వై గురు రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ తిమ్మ గురుస్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు తాత్కాలిక హుండీ, అలాగే పర్మెంటు హుండీ పెట్టడం జరిగింది. మంగళవారం నాడు ఈ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో తాత్కాల్కం హుండీ మరియు పర్మనెంట్ హుండీలను లెక్కించగా మొత్తం 72 వేల 738 రూపాయలు వచ్చిందని, గత సంవత్సరం 33 వేల 235 రూపాయలు రాగా గతం కంటే ఈ సంవత్సరం 39వేల 503 రూపాయలు ఆదాయం పెరిగిందని ఈవో తెలిపారు. తాత్కాల్కం హుండీ 45 వేల 280 రూపాయలు , పర్మెంటు హుండీ 27వేల 458 రూపాయలు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డివిజన్ దేవస్థానం ఇన్స్పెక్టర్ డి రమేష్, మరియు గూడూరు మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ పి రామాంజనేయులు, మాజీ తిమ్మారు స్వామి దేవస్థానం చైర్మన్ ఎస్ ఇ భాస్కర్, సింగాని రాముడు, పుట్టపాశం నాగరాజు, వాసు, పూజారులు చిన్న తిమ్మ గురుడు, పెద్ద తిమ్మ గురుడు, పరమేష్, చెన్నప్ప, బార్కి మద్దిలేటి, తదితర భక్తులు పాల్గొన్నారు

# అడవి బిడ్డలకు [ చెంచులకు ] అండగా ఉంటా.




## పి ఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబులు విజనరీ నేతలు. చెంచుగూడెంల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు తెస్తా. మీకు ఏ కష్టం, నష్టం జరిగినా వెంటనే నాకు ఫోన్ చేయండి. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**కొత్తపల్లి. ఏప్రిల్ 29 .పల్లె వెలుగు: ):**దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందంటే వాటికీ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు కారణమని, పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లు ముందు చూపుతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ విజనరీ నేతలుగా ఉన్నారని, వారి ప్రత్యేక చొరవతోనే మారుమూల గిరిజన ( చెంచు గూడెం)లకు తారు రోడ్లు, విద్యుత్ సౌకర్యం, పక్కా గృహాలు ఉచితంగా మంజూరు అయ్యాయాని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రానికి 120 కిలోమీటర్ల దూరం, నల్లమల దట్టమైన అరణ్యం కృష్ణా?నది ఒడ్డున కనీస వసతులకు దూరంగా ఉంటూ 45 ఏళ్లుగా చిమ్మ చీకటిలో జీవిస్తున్న కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప చెంచుగూడెంలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యుత్ సరఫరాను ప్రారంభించి వీధి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా చెంచుగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు మాకిచ్చిన మనో ధైర్యం తోనే సమాజానికి దూరంగా అడవుల్లో కనీస వసతులకు దూరంగా బ్రతుకుతున్న చెంచుల వద్దకే వచ్చి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని, చెంచు మహిళలు కూడా తమ బిడ్డలను పనులకు పంపవద్దని బదులకు పంపి చదువు నేర్పుకోవాలని, బాగా చదువుకున్నందునే భారతదేశం ప్రధమ పౌరురాలు ( రాష్ట్రపతి )గా గిరిజన మహిళ ద్రౌపదిముర్మ ఉన్నారని ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి చెంచు పిల్లాడు చదువుకోవాలని ఆమె కోరారు. తాను కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 1.50 కోట్ల నిధులు ఈ మూడు చెంచు గూడెంల విద్యుత్ సరఫరాకు మంజూరు చేయించగా విద్యుత్ అధికారులు ఎంతో శ్రమతో తక్కువ సమయంలో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి చెంచులకు కరెంట్ వచ్చేలా చేయడం అభినందనలు అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ప్రజలను హించించే నాయకులు వద్దు, నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకులకు అండగా ఉండాలని, జిల్లాలోని అన్ని చెంచుగూడెంల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గిరిజనులకు భరోసా ఇచ్చారు. బడి, ఆసుపత్రి, అంతర్గత రోడ్లు, మంచినీటి వసతి, కరెంట్, ఉపాధి పనులు ప్రతి చెంచుగూడెంలలో కల్పించేందుకు తాను కృషి చేస్తానని, ఏకలవ్య పాఠశాలల మంజూరుకు కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాధన చేశానని మంజూరు కాగానే బదులు మొదలు అవుతాయన్నారు. ప్రధాన మంత్రి జన్ ధన్ పథకం క్రింద చెంచులకు ఉచితంగా పక్కా గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. మీలో కూడా మార్పు అవసరమని ప్రభుత్వ పథకాలు అందుకొని చెంచులందరూ అభివృద్ధి చెందాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. చెంచు గూడెంలలో అధికారులు బృందంతో ఎంపీ శబరి కలియతిరిగి మహిళలు, చిన్నారులు, వృద్ధుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలప్పుడు ఓట్లు వేయమని కూడా మా చెంచు గూడెంలకు నాయకులు వచ్చేవారుకాదని, ఎన్నికలు అయిపోయాకా ఎంపీ గా గెలిచి నిధులతో మా గూడెంలలో పర్యటన చేస్తూ మాకు అండగా, ధైర్యం చెప్పిన మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గిరిజన మహిళలు ఆనందభాష్పాలతో స్వాగతం పలికి నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో జిల్లా ఎస్ సి సుధాకర్ రావు, ఆత్మకూరు ఆర్ డి ఓ నాగజ్యోతి, ఆత్మకూరు సి ఐ సురేష్ కుమార్ రెడ్డి, ట్రాన్స్ కో డి ఈ జయశంకర్, ఏ డి ఏ రామ సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి ఎం ఆర్ ఓ ఉమారాణి, ఎం పి డి ఓ దాసరి మేరీ, జడ్ పి టీ సి సోముల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ మహేష్ నాయుడు, బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ సంస్థ) సలహాదారులు కురువ రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు, మండల నాయకులు శ్రీనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగశేషులు యాదవ్, పుల్లారెడ్డి. కే. వెంకట శివారెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మండలం బాపూజీ నగర గ్రామలోని ప్రజలకు స్మశానానికి స్థలం కేటాయించాలి




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 29 . పల్లె వెలుగు::**నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలోని మజాల గ్రామమైన బాబూజీ నగర్ గ్రామనికీ స్మశానముకు స్థలం కేటాయించి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల మండలం ఎమ్మార్వో కార్యాలయం లో తాసిల్దారు శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి బాల వెంకట్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న బాపూజీ నగర్ గ్రామానికి గత 40 సంవత్సరాల నుండి స్మశానం లేక రోడ్డు పక్కన ఉన్న కాల్వ గట్టు పైన చనిపోయిన వాళ్లను పూడ్చుకుంటున్నారని ఇక్కడ దాదాపు 500 కుటుంబాలకు పైగా జీవనం కొనసాగిస్తున్నారని గ్రామంలో అరకరా వసతులతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కాలం గడుపుతున్నారని గ్రామంలో చాలా సమస్యలు తో అక్కడ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని గత సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయిన కలెక్టర్ స్పందించి డిఆర్ఓ కి ఆర్డిఓని ఎమ్మార్వో ని గ్రామానికి విజిట్ చేయమని చెప్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఏ ఒక్క అధికారి గ్రామం వైపు చూడలేదని ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు గ్రామాన్ని సందర్శించాలని గ్రామంలో 30 సంవత్సరాల కిందట వేసిన సిసి రోడ్లు మొత్తం చెడిపోయాయని అలాగే కరెంటు స్తంభాలు వంగి పోయాయని కాబట్టి అధికారులు వెంటనే స్పందించి బాబూజీ నగర్ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను ఒప్పుకొని ఆందోళన ఉదృతం చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం




**దొర్నిపాడు ఏప్రిల్ 29 పల్లె వెలుగు:** మండల కేంద్రమైన దొర్నిపాడు శాఖ గ్రంధాలయం నందు ఈనెల 28 నుండి జూన్ 6 వరకు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని ఎస్ అఖిల బేగం తెలిపారు, ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొనిదృష్టిలో ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు వేసవిలో పిల్లలు బయటికి పోకుండా చదువుపై దృష్టి మరల్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కథలు చెప్పడం రచయితల సందేశాలను గురించి వివరించడం వంటివి ఉంటాయని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సంగమేశ్వరం, కొలనుభారతీ పుణ్య క్షేత్రాలలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి. ఏప్రిల్ 29 .పల్లె వెలుగు: :**నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అటవీ సమీపంలోని కృష్ణా? నది ఒడ్డున వెలసిన సప్త నదుల కలయిక, నివృత్తి సంగమంగా ఉన్న పురాతన శ్రీ లలితా సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. సంగమేశ్వర ఆలయ ప్రధానార్చకులు తెలకపల్లి రఘురామశర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి పూర?కుంభ స్వాగతం పలికి మూల విరాట్ శ్రీ లలితా సంగమేశ్వర స్వామి వార్లకు బిల్వార్చన, జలాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వదించారు. అలాగే కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపంలోని నల్లమల అరణ్యంలో చారుఘోషిని నది ఒడ్డున వెలసి ఏకంగా దేశం పేరుతో ప్రఖ్యాతిగాంచి నిత్య పూజలు అందుకుంటున్న చదువులతల్లి సరస్వతీ ఆలయం శ్రీ కొలనుభారతీ ఆలయం, సప్త శివాలయాలు, శ్రీ జనార్ధనస్వామి ఆలయాల్లో మంగళవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. కొలనుభారతీ ఆలయ పూజారులు శ్రీనివాసశర్మ, చక్రపాణి శర్మలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో పూర?కుంభ స్వాగతం పలికి శ్రీ కొలను భారతమ్మకు, సప్త శివాలయాల్లో, శ్రీ జనార్ధన్ స్వామి వార్లకు



పూజలు చేయించి తీర్థ ప్రసాదం అందించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంగమేశ్వరం, కొలను భారతీ పుణ్య క్షేత్రాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు.

## కిషోర్ వికాసం పై స్పెషల్ సమ్మర్ క్యాంపై



**దొర్నిపాడు ఏప్రిల్ 29 (పల్లె వెలుగు:)** మండల కేంద్రమైన దొర్నిపాడు వెలుగు కార్యాలయం నందు మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం పై స్పెషల్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలోని అంగన్వాడీ సిబ్బంది మహిళా పోలీసులు, వెలుగు సిబ్బంది, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు ,పాల్గొన్నారు,ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు బాల్య వివాహాలు నిషేధించంపై అవగాహన కల్పించారు

# విజయవాడ న్యూ కన్వెన్షన్ హాల్ నందు అలరించిన గురురాజా విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన

**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 29 పల్లె వెలుగు:** విజయవాడ మహానగరం న్యూ కన్వెన్షన్ హాల్ నందు సత్యకాలం పుస్తకావిష్కరణ కార్యక్రమం నందు నంద్యాల పట్టం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల జాతీయత,దేశభక్తి భావాలను ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శన అతిధులను ఆహుతులను అబ్బురపరిచినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ విద్యార్థులకు జ్ఞాపిక అందజేసి వారి నృత్య ప్రదర్శనలను ప్రశంసించారని స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు.






## నంద్యాల నుండి అరుణచలం స్పెషల్ బస్సు

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 29 .పల్లె వెలుగు: ):**నంద్యాల డిపో నందు గత రెండు సంవ్సతరాల నుండి ప్రతి నెల పౌర?మి రోజులలో అరుణాచలం కి సూపర్ లగ్జరీ (2o2) స్పెషల్ బస్సు నడుపబడుచున్నది. మే నెల కూడా అనగా 11.05.25 వ తేదిన ఉదయం 07:30 గం., అరుణాచలం కు బస్సు నడపడం జరుగుతుంది. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడినది . రానుపోను చార్జి రిజర్వేషన్ తో కలిపి 1750 రూపాయలు అగును. నంద్యాల పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగపరుచుకోవలసిందిగా డిపో మేనేజర్ ఏ. గంగాధర రావు తెలిపారు.



# సాగు నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 29 .పల్లె వెలుగు ):ఏళ్ల తరబడి పేరుకుపోయిన సాగునీటి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక ద ృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో సాగు నీటి పన్ను వసూళ్లు, ఆయకట్టు స్థిరీకరణపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి కాలువల ద్వారా సాగు చేసిన భూములకు నీటిపారుదల రుసుం వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కెసి కెనాల్ ద్వారా 1,62,854.46 ఎకరాలకు, ఎస్ఆర్బిసి ద్వారా 1,53,034.8 ఎకరాలకు, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా 1,28,246.73 ఎకరాలకు, మైలవరం రిజర్వాయర్ ద్వారా 740.21 ఎకరాలకు, శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు ద్వారా 12,092 ఎకరాలకు, 104 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 40,056.79 ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. అందుకు గాను మాన్యువల్ ప్రకారం దాదాపు 20 కోట్ల డిమాండ్ మేర సాగునీటి పన్ను వసూళ్లు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 360 గ్రామాల నుండి నీటి పన్ను వసూలు చేయడం జరుగుతోందని మిగిలిన 104 గ్రామాలకు నీటి పన్ను వర్తించరాదన్న అంశంపై ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పునఃపరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి పన్ను కోసం 338 గ్రామాల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని పెండింగ్ ఉన్న 24 గ్రామాల వివరాలను కూడా బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు పాత బకాయిలు, 1431 ఫసిలి వరకు నీటి పన్ను మొత్తం దాదాపు 20 కోట్ల రూపాయలుగా లెక్కించడం జరిగిందని, లెక్కించిన మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి 21,300 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆయకట్టు స్థిరీకరణ చేసేలా రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నీటిపారుదల శాఖ సూపరింటెండ్ ఇంజనీర్లు రెడ్డి శేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శివారు ప్రాంతంలో ఉన్న లే అవుట్లను పరిశీలించిన: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం(కాళ్ళ) చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 29, పల్లె వెలుగు ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యం అంతమైన వాతావరణాన్ని కల్పించే దిశగా అవసరమైన అభివ ృద్ధి పనులను చేపట్టేందుకు క ృషి చేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు మంగళవారం కాళ్ల మండలం పెద్దమిరం యూత్ క్లబ్ రోడ్ సాయిబాబా గుడి శివారు ప్రాంతంలో ఉన్న లే అవుట్ లకు నిబంధనల ప్రకారం వదిలిన 10 శాతం ఖాళీ స్థలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. గ్రామ సర్వేయర్ కిషోర్ ఏఏ ప్రాంతాల్లో ఎంతెంత విస్తీర?ం ఖాళీ స్థలాలు ఉన్నాయో జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణ వాసుల ఆహ్లాదానికి, ఆరోగ్యానికి దోహదపడే పలు ప్రాజెక్టులను దాతల సహకారంతో చేపట్టడం జరిగిందని పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ పనులు పూర్తి అయితే పార్కులు, వాకింగ్ ట్రాక్స్, జిమ్ ఏరియా, గ్రీనరీ అభివ ృద్ధి, ఫౌంటెన్ లు, పాత బస్టాండ్ పునర్నిర్మాణం, బస్ స్టాప్ లు, తదితరాలు అందుబాటులో వస్తాయని, తద్వారా పట్టణ ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం, సౌకర్యవంతమైన జీవన శైలి సమకూరుతుందన్నారు. అలాగే మిగిలిన మండలాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే పార్కులు, వాకింగ్ ట్రాక్స్, ఆట స్థలాలు, తదితర అభివ ృద్ధి పనులు లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరరేలో కాళ్ల తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఎంపీడీవో డాక్టర్ బి.స్వాతి, ఇఓపిఆర్డి ఎం.వి భాస్కరరావు, గ్రామ సర్వేయర్ కిషోర్, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర కుమార్, తదితరులు ఉన్నారు.

# జిల్లాలో 29 యూనిట్లకు రూ.4.50 కోట్లు మేర రాయితీల మంజూరు







## -సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 దరఖాస్తులు ఆమోదం
## -పీఎం విశ్వకర్మ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 29 .పల్లె వెలుగు):సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి శ్రీకాంత్, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు 46 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తూ ఆమోదం తెలిపారు. మిగిలిన మూడు దరఖాస్తులను నిర్దిష్ట గడులోపు తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 29 యూనిట్లకు మొత్తం 4.50 కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న నేపథ్యంలో డోన్ మండలం జలదుర్తి గ్రామంలో 36.09 ఎకరాల్లో ప్రారంభించే అవకాశం ఉందని ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 3179 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పెండింగ్ ఉన్న 1800 దరఖాస్తులను కూడా స్టేజి 3కి తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా స్కిల్ కమిటీకి కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయండి జిల్లాలో ఉన్న స్కిల్ హబ్స్ కు కేటాయించిన లక్ష్యాలనుటిని లక్ష్యాలన్నింటిని నిరీ?త గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల శిక్షణలలో ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్ మరియు జాబ్ మేళాలు, ఇండస్ట్రియల్ లో వివిధ ట్రైనింగ్ ల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీమోహన్, పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ కాలేజ్, సీడ్ ఆప్ సిబ్బంది, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించండి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 29 . పల్లె వెలుగు ):మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించి వారి ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో 2025-26 ఆర్థిక సంవత్సర మహిళల వ్యవస్థాపకత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా పిడి నాగశివలీల, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటునిచ్చి ప్రోత్సహించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా చేయూత నిస్తోందన్నారు. జిల్లాలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రెంటల్ షాప్స్, సర్వీస్ సెక్టార్ క్రింద 334 యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందులో జిల్లా కేటాయించిన 1747 యూనిట్ల నెలకొల్పనకు మెప్మా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ఓఎన్డిసి సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. నంద్యాల జిల్లా అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉండే విధంగా ఉత్పత్తులను తయారు చేసేలా మహిళలను ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా అన్ని మున్సిపల్ ఏరియాల్లో మున్సిపల్, మెప్మా సహకారంతో కలంకారీ క్లాత్ తెప్పించి మహిళలకు నైటీలు, పెట్టికోట్స్ శిక్షణ ఇవ్వడం ద్వారా ఎక్కువ శాతం మహిళలకు ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. మెప్మా, త ృప్తి క్యాంటీన్ వారి సహకారంతో త్వరలో త ృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో కలెక్టరేట్, అన్ని మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.అనంతరం ఓఎన్డిసి సైట్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే 961 ఉత్పత్తులను కలెక్టర్ ఆన్లైన్ లో పరిశీలించారు.





# వేంకటేశ్వర స్వామి కి అష్ట దళ పాద పద్మారాధన సేవ





నంద్యాల వ్యవసాయం. ఏప్రిల్ 29 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో మంగళవారం భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి మంగళవారం అష్టదళపాద పద్మారాధన సేవ,108 స్వర? పుష్పములతో స్వామి కి అష్టోత్తర కార్యక్రమం నిర్వహించారు.మొట్టమొదటగా ఆదినాయకుడు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి పంచామ ృత అభిషేకం, అలంకరణ, హారతి నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు సభ్యులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టిడిఆర్ బాండ్ల మేళా

## అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి







తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 29 పల్లె వెలుగు తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు నిర్వహిస్తున్న టిడిఆర్ బాండ్ల మేళా కార్యక్రమం కొనసాగుతోందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 5 వ తేదీ నుండి నగరపాలక సంస్థ కార్యాల యంలో టిడిఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీ లన కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన విష యం విదితమే. ఈ మేళాలో సుమారు 200దరఖాస్తులవరకుపరిశీలించడం జరిగిందని తెలిపారు. అర్హత ఉన్న వారికి టీడీఆర్ బాండ్లు పంపిణీ కూడా చేశామని తెలిపారు. మిగిలిన వారి యొక్క దరఖాస్తుల పరిశీలన, రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు విచ్చేసి తమ భూములకు సంబంధించిన పత్రాలను అందజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. డీసీపీ మహా పాత్ర, ఏసిపి లు, ప్లానింగ్ సెక్రటరీ లు అందరూ నగరపాలక సంస్థ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం నెలకొల్పేందుకు స్థలం కేటాయించిన అధికారులకు కృతజ్ఞతలు





పాములపాడు ఏప్రిల్ 29 ( పల్లె వెలుగు -: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నెలకొల్పేందుకు స్థలం కేటాయించిన అధికారులకు క ృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నాగరాజు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జరిగిన డివిఎంసి మీటింగ్లో జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ నెంబర్ లింగాల నాగరాజు జిల్లా కలెక్టర్ గారితో పాములపాడు మండలం మిట్ట కందల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నెలకొల్పేందుకు గ్రామపంచాయతీ స్థలం కేటాయించాలని వినతిపత్రం ఇవ్వగా ఆ విషయమై స్పందించిన కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్ట కందాల గ్రామం నందు అంబేద్కర్ స్టాచ్యూ సమస్య గురించి గ్రామములోని సర్పంచు చింతల నారాయణ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆధ్వర్యంలో ఈఓఆర్డి సారు గారు గ్రామాన్ని సందర్శించి సమస్యకు పరిష్కారం కొరకు అంబేద్కర్ గారి స్టాచ్యూకు స్థలం కేటాయింపు గురించి గ్రామ పెద్దలతో మరియు ప్రజలతో సమావేశమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్యూ గ్రామంలోని సచివాలయం ముందర ఉన్న స్థలంలో ఏర్పాటు చేసుకోవాలని స్థలం కేటాయించడమైనది. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు అబ్రహం తిక్క స్వామి సత్యరాజు రాజు బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు

# రికార్డు స్థాయి ఎండలు...

## జగిత్యాలలో 44.4 డిగ్రీలు నమోదు

జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 44.4 డిగ్రీల సెల్సియస్ ఉషో?గ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సీజన్లో ఇదే అత్యధిక ఉషో?గ్రతగా పరిగణిస్తున్నారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ తీవ్రమైన ఎండలు ఉన్నాయి. నిర్మల్ జిల్లాలోని దస్తురాబాద్లో 44.3 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్ జిల్లాలోని మెండోరాలో 44.1 డిగ్రీల సెల్సియస్ ఉషో?గ్రతలు నమోదయ్యాయి. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతను ద ృష్టిలో ఉంచుకొని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు వీలైనంత వరకు ఎండలో తిరగకపోవడమే మంచిదని సూచించింది.

# ఉద్యాన సాగుతో.. రైతుకు ఆర్థిక పరిపుష్టి..!!









## "కడప ఉద్యాన సమ్మేళనం"లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## హార్టికల్చర్ హబ్ గా వైఎస్ఆర్ కడప జిల్లాను తీర్చిదిద్దుతాం

కడప చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 29 : పల్లె వెలుగు ఉద్యాన పంటల సాగుతో.. రైతులకు తక్కువ ఖర్చుతో.. అధిక లాభాలతో పాటు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జిల్లా రైతులను ఉద్యాన సాగులో ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళవారం ఊటుకూరు లోని మాధవి కన్వెన్షనల్ హాల్‌లో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ధ్యక్షతన "కడప ఉద్యాన సమ్మేళనం" (కడప హార్టికల్చర్ కాంక్లేవ్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ అదితిసింగ్, కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు ఎమ్మెల్యేలు డా. ఆర్. మాధవి రెడ్డి, సి.ఆదినారాయణ రెడ్డి, ఎన్. వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ లు హాజరు కాగా ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో డా. జి. శేఖర్ బాబు, రాష్ట్ర హార్టికల్చర్%ం% సెరికల్చర్ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు, తిరుపతి నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. మధుమతి, ఆనంతరాజుపేట డా.వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల హెచ్ఓడి %ం% ప్రొఫెసర్లు డా. శివప్రసాద్, డా. రాజానాయక్ లు హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా జివిఎలో 45 శాతం వాటా ఒక్క ఉద్యాన ఉత్పతులు ద్వారా వస్తోందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిఎస్‌డిపిలో జిల్లా వాటా శాతాన్ని పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, జిల్లాలు ఎంత మేర ఎక్కడ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర? ఆంధ్రప్రదేశ్ ప్రణాళికను రూపొందించారని తెలిపారు. ఆ ప్రక్రియలో జిల్లాలో 4 గ్రోత్ ఇంజన్స్‌ను గుర్తించామన్నారు. జిల్లాలో రాబోయే 5 సంవత్సరాల్లో 15% అభివృద్ధి చేయొచ్చన్నారు. జిల్లాలో ప్రధానంగా అరటి, చీనీ, పసుపు, ఉల్లిగడ్డ మొదలైన ప్రధాన పంటలను జిల్లా ఉద్యాన గ్రోత్ ఇంజన్స్‌గా గుర్తించామన్నారు. ఈ ప్రధాన పంటలను రాష్ట్ర, దేశస్థాయితో పాటు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదే ఉద్దేశ్యంతో కడపలో జాతీయస్థాయి కాంక్లేవ్‌ని ఏర్పాటు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎకరాకు 69 టన్నుల మేర అరటి పంట ఉత్పత్తి జరుగుతుంటే... మన కడప జిల్లాలో మాత్రమే ఎకరాకు 66 టన్నుల వరకు దిగుబడిని అందుకుంటున్నామన్నారు. మన జిల్లాలో పండిన అరటి పంటకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు, ఆదరణ లభిస్తోందంటే.. ఈ విషయం మన జిల్లాకే గర్వకారణం అన్నారు. "కడప ఉద్యాన సమ్మేళనం" వేదిక ద్వారా చాలా ముఖ్యమైన అంశాలను, రైతుల ప్రాథమిక అవసరాలు, సమస్యలు, సందేహాలపై శాస్త్రవేత్తలు, ప్రెసిషన్ అగ్రికల్చర్ లో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకురావడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ ఉద్యాన రంగంలో గత 10 సంవత్సరాలతో పోల్చుకుంటే... మూడు రెట్లు ఉత్పాదకతలో విజయం సాధించామని చెప్పవచ్చున్నారు. పండించిన మంచి పంటకు సరైన ధరను పొందలేకపోతున్నాం అన్న అంశాలపై కూడా మార్కెటింగ్ నిపుణులతో చర్చించడం, సాంకేతిక పరిజ్ఞానంతో... ఉత్పాదక విలువను కూడా పెంచే అధునాతన ఆద్దతులను తెలుసుకునే అవకాశం ఇక్కడ దొరుకుతోందన్నారు.

సోలార్ కోల్డ్ స్టోరేజ్ ద్వారా అతి తక్కువ ధరతో, తక్కువ నిర్వహణ వ్యయంతో అధునాతన సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకోసం ప్రతి రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలి అన్నారు. ఇప్పటికే.. ఈ జనరేషన్ లో రైతు కేవలం సాగుచేసే సాగుదారు మాత్రమే కాదని.. ప్రతి రైతు క్షేత్ర స్థాయిలో ఒక పరిశోధకుడిగా ఎనీ టైం మనీ ఫార్మింగ్ అనేది. మోనో క్రాపింగ్ విధానాన్ని వదిలి మల్టీ క్రాప్ సాగి మక్కువ చూపాలన్నారు. రైతుకు 365 రోజులూ ఆదయాన్నిచ్చే వ్యవసాయ, ఉద్యాన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. లేటెస్ట్ టెక్నాలజికల్ డెవలప్‌మెంట్, ప్రీ హార్వెస్ట్, హార్వెస్ట్, పోస్ట్ హార్వెస్ట్ ఈ మూడు స్థాయిలో కూడా చివరి వరకు టైఅప్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారని, ప్రతి దాంట్లో ప్రోడక్ట్ ఫరోక్షన్ తీసుకోవచ్చని, గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లాలంటే నాణ్యత అవసరమన్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేక కంపెనీలు అరటి ఉత్పత్తిలో దేశంలోనే దేశంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు మాట్లాడుతూ.. ఉద్యాన పంటలకు అన్ని వనరులు పుష్కలంగా ఉన్న కడపలో ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని తీసుకువచ్చిందని, అందులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహాలను ప్రకటించిందన్నారు. డీహైడ్రేషన్ యూనిట్లను ఎన్ని యూనిట్లైనా మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర హార్టికల్చర్%ం% సెరికల్చర్ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ... రైతు సోదరులు కూడా గ్రోత్ వాల్యూ ఎడిషన్ ( జీవీఏ) గురించి తెలుసుకోవాలన్నారు. జిఎస్టి గ్రోత్ పెరగడానికి రాబోయే 10 - 15 సంవత్సరాలలో వ్యవసాయం, ఫిషరీస్, అనిమల్ హస్బండ్రీ, సిరికల్చర్, ఉద్యాన శాఖ లాంటి అనుబంధ సంస్థలు చాలా అవసరం అన్నారు. ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే ఉద్యాన పంటలను సాగుచేసే రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి మారాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ప్రకృతి వ్యవసాయాన్ని 40 శాతం అమలు చేయాలని చూస్తున్నారని, రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులు ఈ ఏడాదిలో ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలన్నదే లక్ష్యమన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు అపారమైన అవకాశాలు, సదుపాయాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన ఉత్పత్తుల నిల్వకు... అవసరమైన శీతల గిడ్డంగుల నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా అవసరం అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కడప ఉద్యాన సమ్మేళనం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కి, వారి యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది ఈ సమ్మేళనాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కడప ఉద్యాన సమ్మేళనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నామని, ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు.ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యాన రంగంలో కొన్ని సవాళ్లు ఉన్నాయని, పోస్ట్ హార్వెస్ట్ లో ఆ నష్టాలు 10- 15 శాతం ఉన్నాయని, ఆ నష్టాలను ఎంత తగ్గించగలిగితే రైతులకు అంత ఆదాయం పెంచగలుగుతామన్నారు. పంటల ఉత్పాదకత పెంచాలని అదే సమయంలో నాణ్యత ప్రధానంగా ఉండేలా చూడాలని, కడప బ్రాండ్ ఏర్పాటు చేయాలన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఉద్యన శాఖ పాత్ర ఎంతో కీలకం అని పేర్కొన్నారు. మన కడప జిల్లాలో పండిన బనాన విదేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందుతోందంటే.. జిల్లాలో ఉద్యాన శాఖ అధికారులు కృషీ ఫలితమే అన్నారు. కాదు స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ఎంతో అవసరం ఉందన్నారు. నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. మధుమతి మాట్లాడుతూ... జిల్లాలో వాటర్ రిసోర్స్ ఎంతో అనుకూలంగా ఆశాజనకంగా ఉన్నాయని.. అన్ని రకాల పంటలు మన రాష్ట్రంలో పండిస్తున్నాం అంటే గర్వకారణం అన్నారు. అగ్రికల్చర్, హార్టీ కల్చర్ రంగంలో మిగతా రాష్ట్రాలకు మన రాష్ట్రం.. ఆదర్శనీయం అన్నారు. సువిశాలమైన సముద్ర తీర ప్రాంతం ఉన్న మన రాష్ట్రం ఉత్పత్తుల ఎగుమతులకు అనువైన ప్రాంతం అన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం ఉద్యాన పంటలకు ఏపట్టింది పేరుగా పరిఢవిల్లోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇండస్ట్రీ డెవెలప్మెంట్ పాలసీలు.. నూతన ఎంటర్ప్రెన్యూర్స్ కి ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎన్నో రాయితీలు కల్పించడం రాష్ట్ర రైతుల అదృష్టం అన్నారు. ఎఫ్.పి.ఓ. కలిసి కట్టుగా ముందుకొస్తే.. దాదాపు 3 కోట్ల మేర విలువైన వ్యాల్యూ చెంజింగ్ యూనిట్లను స్థాపించవచ్చన్నారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి సుభాషిణి మాట్లాడుతూ... ఇక్కడ ఉద్యాన పంటల సాగుకు విస్తరితమైన అవకాశం, అనుకూలతలను దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్ కడప జిల్లాను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో పండిస్తున్న అరటి, మామిడి, చీనీ తదితర పంటలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయన్నారు. జిల్లాలో 64,288 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయన్నారు. 14,91,154 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పాదకత ఉందన్నారు. అందులో పండ్ల తోటలు 42,699 హెక్టార్లలో 11,71,865 మెట్రిక్ టన్నులు, కూరగాయలు 12,165 హెక్టార్లలో 2,84,853 మెట్రిక్ టన్నులు, సుగంధ ద్రవ్యాలు 7,532 హెక్టార్లలో 18,552 మెట్రిక్ టన్నులు, పువ్వులు 1,890 హెక్టార్లలో 15,884 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని చేయడం జరుగుతోందన్నారు. కాగా ఉద్యాన పంటల సాగులో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా... చెన్నూరులో సహజ పద్ధతుల్లో పసుపు సాగు చేస్తున్న చెన్నూరుకు చెందిన ఆదర్శ రైతు కె. బాలచంద్ర, బహుళ అంతరాల సాగు చేస్తున్న కామనూరుకు చెందిన ఆదర్శ రైతు ఎస్. రాఘవరెడ్డి లను ముఖ్య అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిడి సుభాషిణి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వర రావు, డిఆర్డిఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి జ్యోతిర్మయి, మార్కెటింగ్, ఉద్యాన, సంబంధిత అధికారులు, రైతులు, శాస్త్ర వేత్తలు, ఉద్యాన కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైఎస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 29 పల్లె వెలుగు జిల్లాలో మే 4న నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలు లో నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై... నీట్ యూజీ అధికారులు,విద్యా శాఖా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుబద్ధ భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు.కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షలకు హాజరగు అభ్యర్థులు సెల్ ఫోన్, లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా ఉదయము సాయంత్ర వేళల్లో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద క్రౌడ్ గుమి కూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.పరీక్ష కేంద్రము సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ప్రొద్దుటూరు పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలు**

1.అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్, (మెయిన్), టి.బి రోడ్ ప్రొద్దుటూరు

2.వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు

**కడప నగర పరిధిలో ఆరు పరీక్ష కేంద్రాలు**



1. ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, కడప
2. ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్) హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కడప
3. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎం సి హెచ్ ఎస్ మెయిన్స్,అన్నమయ్య సర్కిల్ దగ్గర కడప
4. పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, కడప
5. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,చిన్న చౌక్, కడప
6. వై ఆర్ జెడ్పిహెచ్ స్కూల్ (గర్ల్స్), జడ్పీహెచ్ఎస్ కాలనీ, చిన్నచౌక్,కడప

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ ,కడప కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ నీట్ సిటీ కోఆర్డినేటర్ మునిష్ మీనా, నీట్ ప్రొద్దుటూరు సిటీ కోఆర్డినేటర్ గంగయ్య, నీట్ యూజీ నోడల్ అధికారులు, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సోలార్ కరెంటు ఉచితంగా పొందండి

పాములపాడు ఏప్రిల్ 29 పల్లె వెలుగు :- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అధిక కరెంటు బిల్లుతో బాధపడుతున్నవారు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా 78,000 సబ్సిడీతో ఉచితముగా సోలార్ కరెంటును పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %ం% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా 78 వేల సబ్సిడీతో మరియు బ్యాంకులోన్ సదుపాయంతో మీ గృహ అవసరాలకు సోలార్ విద్యుత్తును ప్రభుత్వం అందిస్తుందన్నారు. 25 సంవత్సరాలు కరెంట్ బిల్లు లేకుండా హాయిగా జీవించవచ్చు అన్నారు. ఈ పథకం గురించి విద్యుత్ శాఖ డిఈ, ఏఈ, గ్రామపంచాయతీ లైన్ మాన్, సచివాలయ లైన్మెన్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవడానికి, అప్లికేషన్, ఇంకా ఏమైనా ఐడి ప్రూఫ్ లు కావాలో తెలుసుకొని, మీసేవా కేంద్రాలలో గాని, గ్రామ సచివాలయంలో గానీ, తదితర నెట్ సెంటర్లలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి అన్నారు. మరిన్ని వివరాలకు- 9440879820, 9492764641,9492764642, 9492764643 ఈ నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చునన్నారు.

## కోవెలకుంట్ల గ్రామ పంచాయితికి 97 శాతం రాబడి



బనగానపల్లె ఏప్రిల్ 29 పల్లె వెలుగు కోవెలకుంట్ల గ్రామపంచాయతీకి 2024-25 ఆర్థిక సంవత్సరానికి 97 శాతం రాబడి సమకూరినట్లు సర్పంచ్. మెట్ల సరళ తెలిపారు. మంగళవారం కోవెలకుంట్ల గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం సర్పంచ్ మెట్ల సరళ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశముల మేరకు గ్రామంలో ని వివిధ కాలనీలలో %జు% రోడ్లు మరియు కాలువలను ప్రతిపాదించడం జరిగింది.అనంతరం మార్చి 31 నాటికి జమాఖర్చుల వివరాలను సభ్యులకువివరించారు. 2024-25 వ ఆర్థిక సంవత్సరము మార్చ్ 31 నాటికీ పన్ను వసూలు 9465469 కాగా పన్నులు కాకుండా ఇతర రాబడి 1,74,33967 గాను మొత్తం గ్రామపంచాయతీ కి 2024-25 ఆర్థిక సంవత్సర రాబడి 2,68,99,436 రూపాయలు మొత్తం 97 శాతం వున్నది అని సభ్యులకు వివరించారు. గ్రామ పంచాయితీ లో పని చేసే కార్మికులకు ఆరోగ్య భీమా చేయించాలని ప్రతిపాదించారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

## పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ఏలూరు,ఏప్రిల్, 29: వేసవిలో వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్ లో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన వడదెబ్బ తగిలితే తీసుకోవల్సిన జాగ్రత్తల పోస్టర్ ను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తలనొప్పి, అలసట, ఒళ్లునొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్నారు. సూర్య కిరణాలు శరీరంపై పడకుండా చూసుకోవాలని ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. ఎండల్లో బయట తిరగొద్దని, ఉదయం, సాయంత్రం మాత్రమే అత్యవసర పనులు చేసుకోవాలన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఇంటికే పరిమితం కావాలన్నారు. వడదెబ్బ తగిలిన వారిని నీడపట్టున చేర్చి దుస్తులను వదులుగా చేసి తడిగుడ్డతో ఒళ్లంతా తుడవాలని సూచించారు. గాలి, వెలుతురు బాగా తగిలేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, డిఐఓ డా. యం. వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిసిహెచ్ డా. సూర్యచక్రవేణి, పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ, ఏలూరు వారిచే విడుదల




## చైనాలో ఓ రెస్టారెంట్ లో అగ్నిప్రమాదం...

## 22 మంది మృతి

చైనాలో మరో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. లియావోయాంగ్ నగరంలోని ఓ రెస్టారెంట్‌లో మంగళవారం మధ్యాహ్నం చెలరేగిన భారీ అగ్నికీలలు 22 మందిని బలిగొన్నాయి. మరో ముగ్గురు ఈ దుర్ఘటనలో గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రమాద సమయంలో రెస్టారెంట్ భవనం నుంచి దట్టమైన పొగ, మంటలు ఎగిసిపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రెండు, మూడు అంతస్తుల భవనంలో మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. అయితే, అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, ఈ నెలలో చైనాలో ఇంతటి ఘోర అగ్నిప్రమాదం జరగడం ఇది రెండోసారి. ఏప్రిల్ 9వ తేదీన చెంగ్డే హెబీ నగరంలోని లాంగ్‌హువా కౌంటీలో ఉన్న ఒక నర్సింగ్ హోమ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో 20 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం

## 2025-2026కు రూ.6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

## గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక

## రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి

## అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన

## ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : ముఖ్యమంత్రి

**అమరావతి, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 29: పల్లె వెలుగు** వచ్చే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వరా?ంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే... మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర? మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 'ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బీసీ సమావేశాలు:** తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.



**బ్యాంకుల సహకారంతోనే పురోగతి :** డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం :** విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు :** ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

**లక్ష్యాన్ని మించి క్రెడిట్ ప్లాన్ అమలు :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి.

**వ్యవసాయరంగం :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

**ఎంఎస్ఎంఈలు :** అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున్న క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంట్రప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంట్రప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంట్రప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి.

**వృద్ధి శాతం తగ్గడంపై ప్రశ్నించిన ఆర్థిక మంత్రి :** మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరంలో లక్ష్యంలో వృద్ధి 133 శాతం, 2022-23లో 163 శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.

**2025-2026 క్రెడిట్ ప్లాన్ ఇలా :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్ఎంఈ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు.

# వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జేఏసీ ర్యాలీని విజయవంతం చెయ్యండి.



**పల్లె వెలుగు వెలుగోడు :** వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా మైనారిటీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని జేఏసీ కన్వీనర్ మౌలానా జావాద్ అహ్మద్ పిలుపునిచ్చారు. మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనారిటీల హక్కులను కాలరాస్తూ, వారిని అణిచివేయాలన్న ఉద్దేశంతో ఇటువంటి చట్టాలను తీసుకువస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీ పాత బస్టాండ్‌లోని మర్కస్ మసీదు నుండి ప్రారంభమై మదిన సెంటర్ వరకు కొనసాగుతుంది. అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం తహసిల్దార్ కార్యలయం నందు తహసిల్దార్‌కు మెమొరాండం సమర్పించనున్నట్లు తెలిపారు. వెలుగోడు మండలంలోని ప్రజాస్వామ్యవాదులు, యువత, మైనారిటీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్‌లుగా మౌలానా మహబూబ్ రహిమాన్, హిదాయత్ అలి ఖాన్, ఇలియాస్ ఖాన్, రఫీ, సాబిర్ హుసేన్, సయ్యద్ నూరుల్లా భాష, వలీ, టైలర్ సయ్యద్, మొహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# వీరభిమాని ఇంటికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

## చిన్నారికి రుద్రాన్స్ గా నామకరణం చేసిన ఎంపీ బైరెడ్డి శబరి



**పాములపాడు ఏప్రిల్ 29 పల్లె వెలుగు -:** అనుచరులకు, అభిమానులకు నేనున్నా అనే భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తన వీరభిమాని కోసం ప్రభుత్వం కార్యక్రమాలు ముగించుకొని ఆ యువకుడి ఇంటికి వెళ్లి ఆ ఊరంతా సంబురాల్లోకి తీసుకెళ్లారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మిట్టకంధాల గ్రామంలో లింగాల కిరణ్ అను యువకుడు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వీరభిమాని, తనకు కుమారుడు పుట్టాడని మీరే పేరు పెట్టాలని అంతవరకు నామకరణం చేయనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి కిరణ్ చెప్పారు. దీంతో మంగళవారం కొత్తపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ముగించుకొని అభిమాని కోరిక మేరకు సాయంత్రం మిట్టకంధాలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే ఊరంతా కలిసివచ్చి గ్రామ పొలిమేరలోనే మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో తరలివచ్చి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. కిరణ్ ఇంటికి ఎంపీ శబరి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి నామకరణ వేడుకలు ఎంపీ చేతుల మీదుగా నిర్వహించి కిరణ్ కుమారుడు కు ఎంపీ బైరెడ్డి శబరి రుద్రాన్స్ గా నామకరణం చేసి అందరిని ఆనందింపజేశారు.

# చౌడేశ్వరి దేవత దేవస్థానం హుండీ లెక్కింపు



**బనగానపల్లె ఏప్రిల్ 29 పల్లె వెలుగు** నందవరం చౌడేశ్వరి దేవత దేవస్థానం లో మంగళవారం న హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఈ లెక్కింపు 11-03-2025 నుండి 29-04-2025 ఉన్న సమయానికి వచ్చిన మొత్తం నగదు 19,84,785/- రూపాయలుకాగా, బంగారు వస్తువులు తూకం 48గ్రాముల 200 మిల్లి గ్రాములు, వెండి వస్తువులు 3కెజి 150 గ్రాములు లభించాయి.కార్యక్రమం లో అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి %+%.కామేశ్వరమ్మ,దేవాదాయ శాఖ తనిఖీ అధికారి భరత్ ,మరియు ఆలయ అర్చకులు ,నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్ %జ%. అఖిల్ మరియు నంద్యాల బాలాజీ సేవ సమితి సంఘం వారు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యం, పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు..








## పిఎం కేర్ బాల బాలికల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 29: పల్లె వెలుగు** ఉన్నత లక్ష్యం, పట్టుదలతో దేనినైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో కోవిడ్-19 మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలలు పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్ లో ఉన్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఏలూరు జిల్లాలో ఉన్న 26 మంది బాలబాలికలకు గార్డియన్ గా ఉన్న కలెక్టర్ ఆ పిల్లలతో మమేకమై ప్రతి ఒక్క బాల బాలికల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారు చదువుతున్న పరిస్థితి విషయాలు తెలుసుకుని సమాజంలో ఉన్న పరిస్థితిని బట్టి ప్రతి ఒక్క బాల బాలికలు పోటీ తత్వంతో చదువుతూ ముందుకు వెళ్లి మీరు ఏదైతే లక్ష్యం ఏర్పరచుకున్నారో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఆ లక్ష్యాల వైపు అడుగులు వేయాలని హితవు పలికారు. అదేవిధంగా బాల బాలికలందరూ వారు చేరుకోవలసిన లక్ష్యాలపై దిశా నిర్దేశం చేశారు. సాధించగలమనే పట్టుదల ఉంటే ఏదైనా సాధిస్తామన్నారు. బాల బాలికలు అందరికీ ఉన్నత చదువులు చదివిన ప్రతి ఒక్కరికి అందవలసిన ఫలాలను ప్రభుత్వం తరపున అందేలా చూస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుచున్న ఆకాష్ పరీక్షలో తప్పిన ఒక సబ్జెక్ట్ కు సప్లమెంటరీ పరీక్ష వ్రాయించి రిజల్స్ వచ్చిన తర్వాత అప్ డేట్ చేయాలని డిసిపివోకు సూచించారు. పదోతరగతిలో ఒక సబ్జెక్ ఫెయిల్ అయిన అజేయ్ ఆయా పాఠాశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని డిఇవోను కలెక్టర్ ఆదేశించారు. షేక్ శౌఖత్ అనే అబ్బాయి కి కారు డ్రైవింగ్ మీద ఆసక్తి చూపించడం వలన లోన్ తీసుకోవటానికి ప్రాసెస్ చేయిస్తామని తెలియజేసారు. 18 సంవత్సరాలు వయస్సు నిండి వివాహం చేసుకున్న ఇద్దరు యువతులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆశీర్వదించారు. వట్లూరుకు చెందిన మరో యువతి చంద్రికకు మే 7వ తేదీన వివాహం నిర?యించగా వారు కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వగా తప్పకుండా హాజరవుతానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు వయసు నిండిన ఇద్దరు బాల బాలికలకు 10 లక్షలు డిపాజిట్ అయిన పోస్టల్ ఎకౌంట్స్ సంబంధించిన పాస్ బుక్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి పి. శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి. హెచ్. సూర్య చక్రవేణి,, అసిస్టెంట్ సూపర్డెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ డి .శ్రీనివాస్ , జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎన్. జితేంద్ర బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఎల్ డిఎం డి.నీలాద్రి, ఎన్ టిఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్, వయోజన విద్యా అధికారి జి రాధాకృష?, డీసీపీ యు సిబ్బంది ఇన్స్టిట్యూషనల్ కేర్ ఆఫీసర్ సిహెచ్. శ్రీకాంత్ , లీగల్ ఆఫీసర్ సి. జాహ్నవి బాలస్వామి , రాజేష్ , రాజకుమార్, సునీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్యలు మంచి ఉత్పత్తులను తయారుచేసి అందించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 29 పల్లె వెలుగు** మహిళా సమైక్యలు తయారు చేసే తినుబండారాలు, లేసు ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కల్పించే దిశగా అందమైన ప్రింటింగ్ డిజైన్స్ తో బాక్స్ ఐటమ్స్ ను తయారుచేసి అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రింటర్స్ ప్రతినిధులను కోరారు.లి మంగళవారం వశిష్ట కానారేన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందమైన ప్రింటింగ్ డిజైన్స్ తో ప్యాకింగ్ ఉత్పత్తులను తయారు చేసేందుకు డి ఆర్ డి ఏ, ఇండస్ట్రీస్ అధికారులు, ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై చర్చించారు. మంచి మంచి ఉత్పత్తులు తయారు చేయడం ఎంత ముఖ్యమో, మార్కెటింగ్ చేయడానికి ఆకర్షణయంగా ఉంచడం కూడా అంతే ముఖ్యమన్నారు. మహిళా సమైక్య సభ్యులు జిల్లాలో తయారు చేసే పూతరేకులు, చాక్లెట్స్, లేస్ ఉత్పత్తులను అందమైన ప్రింటింగ్ డిజైనింగ్ బాక్సుల్లో ఆకర్షణీయంగా పెట్టి అందించడానికి అనువైన ప్యాకింగ్ ఐటమ్స్ ను తయారు చేసి అందించాలని ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. మీరు తయారు చేసిన ప్యాకింగ్ ఐటమ్స్ లో స్వీట్స్, లేసు ఉత్పత్తులు పెట్టి బహుమతులు, వివాహ వేడుకలు, దీపావళి, సంక్రాంతి వంటి పండగలకు, ఫంక్షన్లకు ఇవ్వడం వల్ల ఆకర్షణీగా ఉండటంతో పాటు ఉత్పత్తుల మార్కెటింగ్ కూడా పెరుగుతుందని తెలిపారు. ఉత్పత్తులకు సరిపడే వివిధ షేపులలో బాక్స్ ఐటమ్స్ ను తయారు చేసి అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, లేస్ పార్క్ మేనేజర్ కుసుమ కుమారి, ఏపీఎంఓలు అమీన్ ఉన్నిసా, నాయుడు, ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఫైల్స్ పరిష్కారం పై అధికారులు మరింత శ్రద్ధ చూపాలి




## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 29, పల్లె వెలుగు** వేసవి దృష్ట్యా జిల్లాలో ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలి. పెండింగ్ ఫైల్స్ పరిష్కారంపై అధికారులు మరింత శ్రద్ధ చూపాలి మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వేసవి వడగాల్పులు, వర్క్ ఫ్రం హెూం, ఈకేవైసి , పీ.జీ.ఆర్.ఎస్, ఆధార్ నమోదు, మిస్సింగ్ సిటిజన్స్, మనమిత్ర, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా, మున్సిపల్, మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వేసవి కాలం ఎండ తీవ్రత దృష్ట్యా వడగాల్పులు బారిన పడకుండా ఉపాధి హామీ కార్మికులు ఉదయమే పనులు చేయాలన్నారు. జనం రద్దీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్టరీలు, షాపులు, వివిధ పని ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని పరిశ్రమలు, అగ్నిమాపక శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలుఎక్కువగా ఎండ సమయంలో బయట తిరగకుండా ఉదయం, సాయంత్రం సమయాల్లో వారి పనులను పూర్తి చేసుకోవాలన్నారు. ఎవరైనా వడ దెబ్బకు గురి అయితే సత్వరమే చికిత్స అందించి ఆసుపత్రికి తీసుకువెళ్లాలని అన్నారు. జిల్లాలో ఎటువంటి త్రాగునీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు పడే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉంటుందని ప్రజలు చెట్ల కిందకు వెళ్లకుండా సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. పెండింగ్ ఫైల్స్ పై సమీక్షిస్తూ పెండింగ్ ఫైల్స్ పరిష్కారంపై ప్రతివారం సమీక్షిస్తున్న కొన్ని అంశాలలో పురోగతి కనిపించడంలేదని అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు లభించే పౌర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులను క్షుణ?ంగా అవగాహన చేసుకుని ఫిర్యాదుదారులు సంప్రదించి వారు సంతృప్తి పడే విధంగా సమస్యను పరిష్కరించాలన్నారు. గూగుల్ మీట్ లో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో యువకుడి మృతదేహం



**తిరుపతి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 29** మృతుడు సంతదాసు పల్లికి చెందిన ప్రశాంత్ గా గుర్తింపు గూడూరు రూరల్ మండలం లోని సంతదాసుపల్లి చెరువులో ఒక మృతదేహం గుర్తించిన స్థానికులు.. మృతుడు సంతదాసుపల్లి గ్రామానికి చెందిన బిల్లు ప్రశాంత్ గా గుర్తింపు,సంతదాసు పల్లికి చెందిన ప్రశాంత్ గూడూరు వేముల మిట్ట లో నివాసం ఉంటున్నాడు,ఇతను తేది 26/04/2025 నాడు టౌన్ లోని ఇతని నివాసం నుండి వెళ్లిపోయినట్లు 1టౌన్ %జూం% లో మిస్సింగ్ కేసు నమోదై ఉంది.ఈరోజు ప్రశాంత్ మృతదేహం రూరల్ పరిధి లోని సంతదాసుపల్లి చెరువులో లభ్యమైంది. ఆర్థిక సమస్యలు ప్రశాంత్ ఆత్మహత్య చేసుకుని ఉండే అవకాశం ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపినారు .

# మే 2 తేదీన ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం



## ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు, ఏప్రిల్, 29 :** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు మే ,2వ తేదీన భారత్ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రానున్న నేపథ్యంలో ప్రధాని పర్యటనను అన్ని వర్గాల ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష?య్య (చంటి), సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, తదితరులతో పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఆనాడు మన రాష్ట్రానికి అమరావతి ని రాజధానిగా రూపొందించాలని ఆ ప్రాంత రైతులు పెద్ద మనసుతో 34 వేల ఎకరాలను స్వచ్ఛందంగా అందించారన్నారు. రాజధాని పనులకు రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ శంఖుస్థాపన చేసి, రాజధాని పనులు ప్రారంభవుతుండగా, గత ప్రభుత్వం సదరు పనులను నిలిపివేసి, 3 రాజధానుల అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చిందన్నారు. దీనిని ప్రజలెవరూ నమ్మలేదని, భూములు ఇచ్చిన రైతులు ఎంతో సహనంతో ఉద్యమాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి పనులు మళ్ళీ చేపట్టారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధానమంత్రి 10 వేల కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల పిలుపు మేరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు మే, 2వ తేదీన అమరావతికి విచ్చేస్తున్నారని, వారిని ఘనంగా స్వాగతించాలని, ఏలూరు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలనీ మంత్రి కోరారు. చక్కని రాజధాని ఉన్నప్పుడే రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా బస్సులను ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. 5 కోట్ల గోనెసంచులను రైతుల కోసం సిద్ధంగా ఉంచాం- మంత్రి నాదెండ్ల మనోహర్లి రైతులు పండించిన ప్రతీ ధాన్యం



గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. గతంలో ఎకరాకు 30 నుండి 32 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో 64 నుండి 70 బస్తాల దిగుబడి వస్తున్నదని, ఇది మంచి పరిణామమన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్లో 10 వేల కోట్ల రూపాయలకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్ము జమచేసి ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతబ్బాయి, జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష?, దాసరి ఆంజనేయులు, ప్రభృతులు పాల్గొన్నారు.





## హుండీల లెక్కింపు

**(శ్రీశైలం ఏప్రిల్ 29 పల్లె వెలుగు )**(29.04.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,61,42,016/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (01.04.2025 నుండి 28.04.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 105 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 860 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 644 యుఎస్ఏ డాలర్లు, 50 సౌది అరేబియా రియాల్స్, 1- కువైట్ దినార్, 115- యుఏఈ దిర్హమ్స్, 670 యుకే పౌండ్లు, 54 సింగపూర్ డాలర్లు, 25 - కెనడా డాలర్లు, 40 %--% సౌత్ ఆఫ్రికా రాండ్స్, 5- ఘనా సీడీస్, 2000- సెంట్రల్ ఆఫ్రికా ఫ్రాంక్స్, 100- ఓమన్ బైసా మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య

సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

**(శ్రీశైలం ఏప్రిల్ 29 పల్లె వెలుగు )**లోకకల్యాణం కోసం దేవస్థానం (29.04.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.



# అంబేద్కర్ గురుకుల పాఠశాల డిసిఓ ను సస్పెండ్ చేయాలి విద్యార్థి యువజన సంఘాల డిమాండ్




**కొండాపురం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 29** కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు? కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతున్న %ణజూ% నీ సస్పెండ్ చేయాలి. జమ్మలమడుగు నియోజకవర్గం లోని కొండాపురం మండలం కొండాపురం లో వున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు తాస్కారం చేస్తున్నారని, కలెక్టర్ ఆఫీస్ నందు విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు వినతి పత్రం అందజేశారు ఆమెకు వత్తాసు పలుకుతున్న డిసీఓ పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి,యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా %ఙఖీ×% జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్,%ూ×ాదీ% జిల్లా కన్వీనర్ రాజేంద్ర,%ూఖీ×% జిల్లా కార్యదర్శి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కైపు రామాంజనేయులు,%ూూాూ% కన్వీనర్ భాస్కర్ లు మాట్లాడుతూ కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఆమె భర్త పై అనేక ఆరోపణలు వస్తున్నాయని పైగా ఇద్దరిపైన కేసు నమోదు కూడా అయ్యిందని తెలిపారు.ఆరోపణలు,కేసులు కలిగిన వ్యక్తిని అక్కడే ప్రిన్సిపాల్ గా కొనసాగించడంలో ఆంతర్యమేమిటి అని ప్రశ్నించారు.ఆరోపణలు,కేసులు నమోదు కాబడిన వాళ్ళు అక్కడే ప్రిన్సిపాల్ గా వుంటే విద్యార్థులలో అభద్రతాభావం కలుగుతుందని అన్నారు.అలాగే విద్యార్థినుల కలిగిన పాఠశాలల్లో ప్రిన్సిపాల్ భర్త క్వార్టర్స్ లో వున్నారని బహిరంగంగా విమర్శలు,ఆరోపణలు వినిపిస్తున్నాయి, కొండాపురం ప్రజలు మాట్లాడుకుంటున్నారు అన్నారు.కావున ఇటువంటి వ్యక్తిని డిసిఓ గారు ఆ పాఠశాల నుండి బదిలీ కూడా చేయకుండా వున్నారని,వారికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు.కడప డిసీఓ గారిపై చర్యలు తీసుకోవాలని ఇవే కాకుండా జిల్లా లో మిగతా గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపం కనపడుతుందని దానికి అనేక సంఘటనలు ఉదాహరణలు వున్నాయని అన్నారు.తక్షణమే అధికారులు కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ గారిని , జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ గారిని గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసి కొండాపురం ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలిపారు అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం కూడా చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని అన్నారు.

## ఏపీలోనూ మావోయిస్టుల కలకలం...
## అల్లూరి జిల్లాలో కాల్పులు

ఏపీలో నక్సల్ కలకలం రేగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పుల ఘటన చోటుచేసుకుంది. మావోయిస్టుల కదలికలపై అందిన నిర్దిష్ట సమాచారంతో భద్రతా బలగాలు ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఈ సంఘటన జరిగింది.

వివరాల్లోకి వెళితే, అల్లూరి జిల్లా పరిధిలోని కాకులమామిడి, కంటారం సమీప అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. పోలీసులను గమనించిన మావోయిస్టులు వెంటనే వారిపైకి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది కూడా ప్రతిగా కాల్పులు జరిపారు. ఇరువర్గాల మధ్య కొంతసేపు కాల్పులు కొనసాగిన అనంతరం, మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకొని దట్టమైన అడవిలోకి పారిపోయినట్టు తెలుస్తోంది. పరారైన మావోయిస్టుల కోసం పోలీసులు, ప్రత్యేక బలగాలు ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతూ గాలింపును తీవ్రతరం చేశాయి. ఇదిలా ఉండగా, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో గత కొన్నాళ్లుగా మావోయిస్టుల వేట కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం బీజాపూర్ జిల్లా పరిధిలోని నడిపల్లి-గల్గామ్ గ్రామాల మధ్య



అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతా జవాన్లు ఎదురుకాల్పులు జరపడంతో అక్కడ కూడా ఇరువర్గాల మధ్య ఫైరింగ్ జరిగింది.

# అభినందన సమావేశం





**శ్రీశైలం ఏప్రిల్ 29పల్లె వెలుగు** దేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవాగమ పాఠశాలలో ప్రవేశం పొంది, మొత్తం 6 సంవత్సరాల వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులను అభినందించేందుకుగాను (29.04.2025) అభినందన సమావేశం నిర్వహించబడింది. 2018 -19 విద్యాసంవత్సరంలో ప్రవేశాన్ని పొందిన మొత్తం 25 మంది విద్యార్థులు దేవస్థానం పాఠశాలలో ప్రవేశ, వర, ప్రవర కోర్సులను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగానే ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో ఈ అభినందన సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగమవిద్య ఎంతో గొప్పదైన విద్య అని అన్నారు. ఆగమ విద్యను నియమనిష'లతో అభ్యసించవలసి ఉంటుందన్నారు. దేవస్థానం పాఠశాలలో ఆరు సంవత్సరాల వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులందరికీ శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల కృపా కటాక్షాలతో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆగమ విద్యను మరింతగా సాధన చేస్తూ, మరింత మందికి ఆగమ విద్యను నేర్పి, తాము విద్యనభ్యసించిన దేవస్థానం పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులందరూ కూడా నిరంతర పఠనంతో సంస్కృతం, జ్యోతిషం, వాస్తు మొదలైన అంశాలపై మరింత అవగాహనను పెంచుకోవాలన్నారు. విద్యార్థులందరు అర్చక వృత్తిని స్వీకరించిన తరువాత ఆయా ఆలయాలలో త్రికరణశుద్ధిగా పూజాదికాలు నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా ఆయా ఆలయాలను సందర్శించే భక్తులకు సనాతన ధర్మం, ఆచార సంప్రదాయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానం ఆగమ పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ తాను స్వయంగా అన్నవరం దేవస్థానం, కాంచీపురంలోని కంచిమఠ పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు. తరువాత విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులందరికీ శ్రీస్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయబడ్డాయి. కార్యక్రమములో స్వామివారి ఆలయ ఉపప్రధానార్చకులు మరియు ఆగమపాఠశాల ప్రిన్సిపల్ శ్రీ మఠం శివశంకరయ్యస్వామి, పర్యవేక్షకులు డి. నాగేశ్వరరావు, పాఠశాల ఆంగ్ల అధ్యాపకులు డి. లక్ష్మీనారాయణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కుప్పంలో రెండో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 29 :** కుప్పం ఆర్టిసి డిపో ఉద్యోగులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో రోజు రిలే నిరాహార దీక్షలు డిపో అధ్యక్షులు ఎస్ మునుస్వామి, డిపో కార్యదర్శి ఇ. జయపాల్, డిపో సంయుక్త కార్యదర్శి జి. మునెప్ప ఆధ్వర్యంలో దీక్షా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఆర్టీసీ ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ కార్డు బదులు పాత పద్ధతిలో సీలింగ్ లేని వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. స్వర్గీయ శ్రీ రామ్మోహన్ రావు ప్రవేశపెట్టిన ఎస్సార్ బీవీస్ సంక్షేమ పథకం అమలు చేయాలన్నారు. గ్యారేజ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే అన్ని యూనిట్ల యందు పెండింగ్లో ఉన్న ఏ ఏ ఎస్ ఇంక్రిమెంట్స్, పనిష్మెంట్ పూర్తయిన వారికి సకాలంలో ఇంక్రిమెంట్స్ అందించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ సిబ్బందికి పనిష్మెంట్స్ అప్పీలు కొరకు ఏసీఎల్ / హైకోర్టులో పిటిషన్ కు అవకాశం కల్పించాలన్నారు. ప్రైవేటు బస్సుల తాకిడి తట్టుకునే విధంగా సంస్థ పరంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. అనంతరం కనీస విద్యార్హత లేని, అనారోగ్యంతో ఉన్న డ్రైవర్లను, కండక్టర్లను రెండు డ్యూటీల టీం తో బలవంతంగా పంపే చర్యలు మానుకోవాలి అన్నారు. అత్యవసర సమయాల్లో మూడు రోజులు సెలవు అధికారులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు 20 సంవత్సరాలు సర్వీసు పూర్తయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలోచంద్రకళ ( కండక్టర్), ఎస్బిఎస్ కుమారి (కండక్టర్), ఏసీ శేఖర్ ( కండక్టర్), ఎన్ వెంకటేష్ ( మెకానిక్), సి కె పుష్పరాజ్ ( కండక్టర్), ఎం శ్రీనివాసులు, బి ఈశ్వరన్, బిజే నాయక్, కుప్పం ఆర్టీసీ డిపో కార్యదర్శి ఇ. జయపాల్ పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమములపై సమీక్ష సమావేశం నిర్వహించిన మండల ప్రత్యేక అధికారి



**సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 29వ తారీకు** సి బెళగల్ మండలం లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రంగనాథ రావు వివిధ శాఖల అధికారులకు సూచించారు. మంగళవారంఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజల నుంచి సమస్యలను, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా తాగునీరు సమస్యలను తలెత్తకుండా పరిష్కరించాలని, సమస్యలను తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గత మురుగు కాలు వ్యవస్థ, సిసి రోడ్లు పనులను త్వరతగతిన పూర్తి చేసే విధంగా చొరవ చూపాలన్నారు. వివిధ సమస్యలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకుని, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పురుషోత్తముడు ఎంపీడీవో రాణెమ్మ.పంచాయతీ కార్యదర్శులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు

## అబ్బీపురం గ్రామంలో పటిష్ట బందోబస్తు



**మహానంది ఏప్రిల్ 29 పల్లె వెలుగు -** మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఓ రాత్రి అబ్బీపురం గ్రామంలో మహానంది పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు పర్యవేక్షించారు.పెద్దమ్మతల్లి దేవర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘాలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు.

# మన అమరావతి- మన రాజధాని' ప్రతి ఒక్కరి నినాదం కావాలి.



## -మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో ప్రజాప్రతినిధుల సమావేశం.

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, చీప్ బ్యూరో ఏప్రిల్ 29 పల్లె వెలుగు** 'మన అమరావతి- మన రాజధాని' ప్రతి ఒక్కరి నినాదం కావాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు పేర్కొన్నారు. విజయవాడలోని కలెక్టర్ వారి కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ , జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే క ృష?ప్రసాదు మాట్లాడుతూ మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ప్రధాన మంత్రి మాన్యశ్రీ నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేసే క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అందరూ తగు చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ తరాల కోసం రాజధాని నిర్మాణం చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారన్నారు. అమరావతి నిర్మాణ పునఃప్రారంభంలో యువతను, విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అమరావతి నిర్మాణం రాష్ట్రానికి నవోదయమన్నారు. రాష్ట్ర చరిత్రలో మే 2 గొప్పమలుపు అవుతుందన్నారు. ఏపీ ప్రజల ఆత్మగౌరవం,




ఆకాంక్షల మేరకు ప్రధాని మోదీ కూటమి సర్కారు కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉందన్నారు. మే 2న అమరావతిలో రూ.1లక్ష కోట్లకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని మోదీ తో శంకుస్థాపన చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. రాజధాని అమరావతిలో పనుల పునఃప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులందరూ క ృషి చేయాలని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు విజ్ఞప్తి చేశారు.

# నా చావుకు కారణం ఆ మూడే

## -ఆత్మహత్య లేఖ రాసి యువకుడు బలవన్మరణం





**కొత్తపల్లి పల్లె వెలుగు** ఓ యువకుడు తన ఆత్మహత్య చేసుకుంటూ ఆత్మహత్య లేఖలో నా చావుకు కారణం ఆ మూడే అని కర్త, కర్మ, క్రియ అని రాసి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం మండలంలోని జి.వీరాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెల్లితే గ్రామానికి చెందిన బోగోలు నాగార్జున రెడ్డి(35) అనే యువకుడు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపేనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే కొంతకాలంగా అతను ఒళ్ళు నొప్పులు, ఒళ్ళు మంటలు ఇంకా పైకి చెప్పుకోలేని రోగంత భాదపడుతున్నాడు. ఎన్ని సార్లు వైద్యులకు చూపించి చికిత్స తీసుకున్న నయం కాలేదు. దీనికి తోడు వయస్సు పై బడుతున్న పెళ్లికూడా కాలేదు. దీంతో మనస్తాపానికి గురిఅయ్యాడు. తన సొంతూరు అయిన వీరాపురం వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అందులో నాచావుకు కర్త అంటే దేవుడు, కర్మ అంటే దరిద్రం, క్రియ అంటే నా తలరాత అని నాచావుకు ఎవ్వరు కారణం కాదని రాసి ఇంట్లోనే ఎవ్వరులేని సమయంలో వేకుజామున ఫ్యాన్కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి వచ్చిన తల్లిదండ్రులు ఉదయం తెల్లవారి చూస్తే ఫ్యాన్కు వ్రేలాడుతూ విగత జీవిగా కనబడ్డాడు. దీంతో దిగ్రారేతికి గురై బోరున విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మ ృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మ ృతుడు తండ్రి బోగోలు నాగేశ్వర రెడ్డి పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్కానిస్టేబుల్ రవీంద్రబాబు వెల్లడించారు.

# మే 2న ప్రధానమంత్రి పాల్గొని సభను సమిష్టిగా కలసి జయప్రదం చేద్దాం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీప్ బ్యూరో ఏప్రిల్ 29, పల్లె వెలుగు** మే 2న ప్రధానమంత్రి పాల్గొనే అమరావతి రాజధాని పునః నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మే 2న గౌరవ ప్రధాని నరేంద్రమోదీ వస్తున్న క్రమంలో ప్రధాని సభకు వెళ్లేందు ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి రవాణా, తాగు నీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభ వేదికకు చేరుకోవడం వంటి సన్నాహాక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ సభకు జిల్లా నుండి 150 బస్సులలో 7,500 మంది తరలివెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్ళే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, వైద్య సదుపాయము, ఆహారము అందించడంతోపాటు రాకపోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాటులు చేయాలన్నారు. సకాలంలో సభకు హాజరయ్యేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఉదయం అల్పాహారం, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు ప్రతి బస్సుకు ఏర్పాటు చేయాలన్నారు. బస్సులను సిద్ధం చేయాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. ప్రతి బస్సుకు మెడికల్ సిబ్బందిని కేటాయించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. ప్రధాని పర్యటనకు ప్రజలను తీసుకువెళ్ళి తిరిగి తీసుకొచ్చేవరకు మానిటరింగ్ చేసుకునేలా సిబ్బందిని కేటాయించాలని డిఆర్ఓకు సూచించారు. ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా జిల్లా ప్రజలను పంపేందుకు విధులను కేటాయించిన ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు



తేవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు, డి ఆర్ డి ఏ పిడి ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాను నాయక్, డ్వామా పిడి కే సిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 29 పల్లె వెలుగు** అమరావతి సచివాలయంలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని మంగళవారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలిసి తమ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. నియోజకవర్గంలో పలు సమస్యలపై మంత్రి నిమ్మల రామానాయుడు ద ృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 29వ తారీకు** సి బెళగల్ మండలంలో నూతన ఎస్సై పరమేష్ నాయక్ ను మంగళవారం మాజీ జడ్పిటిసిలు చంద్రశేఖర్. బాలాజీ.వెంకటేష్. వల్లి. అలీ భాష.చెన్నకేశవులు. మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు ఈ సందఠరేగా ఎస్సై కి అభినందనలు తెలిపారు

## అంతా నా ఇష్టం నాకు అన్నీ రూల్స్ తెలుసు అంటున్న ఓ గవర్నమెంట్ టీచర్...!!!



**మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 29** కడప జిల్లా మైలవరం మండలం చిన్నవెంతుర్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో ఓ పంతులమ్మ గారు దారిలో రోలు అడ్డం పెట్టి ఆ వీధిలోని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆ వీధి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదిమందికి విద్యాబుద్ధులు నేర్పే పంతులమ్మ గారు దారిన పోయే పది మందికి దారిలో రోలును రోడ్డులో అడ్డంగా పెట్టి ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆ వీధి ప్రజలు వాపోతున్నారు. సామాన్య జనాలకు ఒక రూల్స్ ప్రభుత్వ పంతులమ్మ గారికి ఒక రూల్ ఉంటుందా ....?? అని సామాన్య జనాలు రచ్చబండల దగ్గర తలలు పీ క్కుంటున్నారు. ఆ దారిలో కనీసం ఒక సైకిల్ గాని ఒక స్కూటర్ గాని పోవడానికి కూడా కష్టమే... ఈ దారిలో అడ్డంగా ఎందుకు పెట్టారని ఓ పత్రికా ప్రతినిధి అడుగగా .... మేము ఎప్పటినుండో ఈ విధంగా పూర్వం నుండి దారికి అడ్డంగా పెట్టామని అంటున్నారు. ఏది ఏమై నప్పటికీ సంబంధించిన రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాల సెక్రటరీ, సచివాల సిబ్బంది పరిశీలించి దారిలో ఉన్నటువంటి రోలును అడ్డంగా ఉన్న దానిని తొలగించాలని కోరుతున్న ఆ వీధి ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు....

## 'కిశోరి వికాసం' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి





**జూపాడుబంగ్లా ఏప్రిల్ 29 పల్లె వెలుగు** కిషోరి వికాసం ప్రత్యేక కార్యక్రమం పై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ కోటేశ్వరి, ఏ సిడిపిఓ మంగవల్లి ,జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని, ఎంపీడీవో గోపిక ృష?, ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ కిశోర వికాసం ప్రత్యేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పారు. బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాలికల పోషణ, బాలికల రక్షణ, తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది అన్నారు. 11 నుంచి 18 ఏళ్ల వయసు పిల్లలను సామూహాలుగా ఏర్పాటు చేసి రోజుకు ఒక టీం ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బాలికలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలని అన్నారు. రక్తహీనత లేకుండా పోష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమ్మర్ క్యాంప్ కిషోరి వికాసం రూపొందించినట్లు తెలిపారు. పాటలు నాటకీకరణ రూపంలో చైతన్యం కలిగిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం అమలు చేయాలని సూచించారు. ఆడపిల్ల రక్షణ భద్రత అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు విద్యను కొనసాగించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, ఏ డబ్ల్యు డబ్ల్యు ఏఎన్ఎం, ఆశ, వీవోఏలు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో గ్యారేజ్ కమిటీ రీఆర్గనైజేషన్ సమావేశం



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ఏప్రిల్ 29 :** కుప్పం ఆర్టిసి డిపోలో డిపో గ్యారేజ్ కమిటీ ఆర్గనైజేషన్ సమావేశం మంగళవారం ఆర్టీసీ డిపో అధ్యక్షులు ఎస్ మునుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. డిపో జిల్లా అధ్యక్షులు వేలు సమక్షంలో నూతన గ్యారేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయశంకర్, గ్యారేజ్ అధ్యక్షులుగా దిలీప్ కుమార్, గ్యారేజ్ కార్యదర్శిగా మొగ్లీశ్వరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ క ృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఇ. జయపాల్, జిల్లా నాయకులు జంపనూరు శీను, డిపో సంయుక్త కార్యదర్శి జి. మునే ప్ప, గ్యారేజ్ అధ్యక్షుడు ఏ వెంకటేష్, గ్యారేజ్ కార్యదర్శి జి రహంతుల్లా, ప్రచార కార్యదర్శి ఎం బాలక ృష?, రమణ పాల్గొన్నారు.

## గుడి బడి ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగ్లు సభలు సమావేశాలు పెట్టవద్దు...

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 29** స్థానిక నామా ఎరుకలయ్య గీతాశ్రమంలో మొన్నటి రోజున బిజెపి పార్టీ సమావేశం ఏర్పాటు చేసిందని, గుడి బడి లేదా మసీదు చర్చి ప్రాంతాలలో రాజకీయ పార్టీల సభలు సమావేశాలు ఏవి జరగకూడదు అనే నిబంధన ఉన్నా కూడా, బిజెపి పార్టీ అని చెప్పుకుని తిరిగే కొంతమంది కుహనా నాయకులు ప్రొద్దుటూరు గీతాశ్రమం లోని ఒక కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి రాజకీయ ప్రచారం చేసుకున్నారని, ఆ కళాశాల కానీ గీతాశ్రమం కానీ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉందనే విషయం సమావేశం ఏర్పాటు చేసిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిబంధనలు తుంగలో తొక్కారని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో గారు గానీ లేదా అసిస్టెంట్ కమిషనర్ గారు కానీ ఈ విషయంపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం దారుణమని, కళాశాలలో రాజకీయ పార్టీల సమావేశం అంటే ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, ఈ విషయంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కళాశాల రద్దు విషయం ప్రభుత్వానికి నివేదించాలని రాయలసీమ విద్యార్థి శక్తి రాష్ట్ర కన్వీనర్ హరిత, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డిలు ప్రకటనలో తెలియజేశారు.. సీనియర్ బిజెపి నాయకులు ఎప్పుడూ కూడా నిబంధనలను ఉల్లంఘించలేదని, కొత్తగా వచ్చిన పార్టీల విధి విధానాలు తెలియని వ్యక్తులు ఇట్లాంటి ఉల్లంఘనలకు పాల్పడుతూ ఉన్నారని, ఈ విషయంలో గవర్నర్ గారికి మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన హ్యూమన్ రిసోర్సెస్ డిపార్ట్మెంట్ వారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో వారి మీద కూడా రాష్ట్ర దేశస్థాయి సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ఒక ప్రకటనలో నాయకులు హెచ్చరించారు... రాజకీయ పార్టీలు గుడి బడి మసీదు చర్చి ప్రాంతాలలో రాజకీయ సమావేశాలు పెట్టడం తగదని ఈ సందఠరేగా తెలియజేస్తున్నాము..

## పిఈఎస్ వైద్య కళాశాలలో లాప్రోస్కోపీ శస్త్ర చికిత్స కార్యక్రమం

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 29 :** కుప్పం పిఈఎస్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన లాప్రోస్కోపీ, సర్జికల్ ట్రైనింగ్ ( బ్లాస్ట్ -2025) అనే జోనల్ సి ఎం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ప్రముఖ శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ ముక్తేశ్వరయ్య, ఎస్ వి ఎం ఎస్ తిరుపతి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఎస్ వి ఎం ఎస్ తిరుపతి, డాక్టర్ రామక ృష?, అపోలో ఆసుపత్రి, డాక్టర్ సునీల్ కుమార్ బెంగళూరు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ర్యాలీ సుబ్బారావు, మెడికల్ సూపరింటె%శీ%డెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య, ఎన్. కే ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమముతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనరల్ సర్జరీ విభాగ అధిపతి డాక్టర్ చంద్రన్న చిదంబర రావు అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ హరీష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. అనస్తీషియా ప్రొఫెసర్ అయిన డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఏపీ ఎంఎస్ అబ్జర్వర్ గా డాక్టర్ సుజయ్, తదితరులు పాల్గొని ప్రాథమిక దశలో హెర్నియా చికిత్స నుండి ఆధునిక లాప్రోస్కోపీ చికిత్సల యందు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సలహాలు సూచనలు తెలియజేశారు. అలాగే ఈ సీఎంఇ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలలో ఉన్న వైద్య కళాశాల నుండి సుమారు 250 మంది ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.




## జమ్మలమడుగులో మూడు రోడ్ల కూడలి వద్ద బహిరంగ మాంస విక్రయాలకు కళ్లెం పడేనా...

### మటన్ షాప్... మజాక.... అది మటన్ కాదు విషపు మటన్
### ప్లాస్టిక్ కావర్లో యదేఛరేగా మటన్ విక్రయాలు
### 40 మైక్రాన్ కవర్లలో మాసం విక్రయాలు చేయాలి
### మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 29** జమ్మలమడుగు పట్టణంలో బహిరంగంగా కోవెలకుంట్ల రోడ్లో మూడు రోడ్ల దగ్గర మాంసం, చేపల విక్రయాలు జరుగుతున్నాయి.ఎటువంటి అనుమతులు లేకుండా ఇలా చేస్తున్నారు. మున్సిపాలిటీలలో బహిరంగంగా మాంసం చేపల విక్రయాలు చేయకూడదు. మున్సిపాలిటీ నుండి లైసెన్స్ లేకుండా మాంసం విక్రయం, కసాయి చేయరాదు. ప్రజారోగ్యం, పారిశుధ్యం ద ృష్టిలో పెట్టు కొని బహిరంగంగా చేపలు మాంసం విక్రయాలు చేయకూడదని నిబంధన ఉంది. మున్సిపాలిటీలో లైసెన్స్ లేకుండా కసాయి, చేపల వ్యాపారం, పౌల్ట్రీ నిర్వహించరాదు. ప్రజారోగ్యం పారిశుద్ధ్య ద ృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో అమ్మరాదు అని ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ ఆక్ట్ 1965 చెబుతుంది. అలాగే మతపరమైన ప్రాంతాలకు వంద మీటర్ల దూరంలో దుకాణాలు ఏర్పాటు చేయాలి. పరీక్షలు లేవు పర్యవేక్షణ కానరాదు. జమ్మలమడుగు పట్టణంలో రోజు రోజుకీ మాంసం, చేపల విక్రయాలు బహిరంగ ప్రదేశాల్లో పెరిగిపోతున్నాయి. దీనికి తగ్గట్టుగా జంతు వధ శాలలు లేకపోవడం శోచనీయం. దీంతో ఎక్కడబడితే అక్కడ జంతువులను వదించి విక్రయిస్తున్నారు. వైద్యులు పరీక్షించి ధ్రువీకరించిన తర్వాత ముద్ర వేయాలి. ఈ నిబంధనలను జమ్మలమడుగు పట్టణంలో పాటించడం లేదు. రోడ్లు మురుగు కాలువల పక్కనే బహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు. దీనివలన దుమ్ము ధూళి, దుర్వాసన వ్యాప్తి చెందుతుంది. సంబంధిత శాఖ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణ కోసం క ృషి చేయాలని ప్రజలకు కోరుతున్నారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన.. ఆసుపత్రి నుంచి శ్రీతేజ్ డిశ్చార్జ్

గత ఏడాది డిసెంబరులో హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షో సందఠరేగా జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్, దాదాపు ఐదు నెలల సుదీర్ఘ చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత నిలకడగా ఉండటంతో, వైద్యులు అతడిని డిశ్చార్జ్ చేసి, తదుపరి సంరక్షణ కోసం రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాలని సూచించారు. 'పుష్ప-2' చిత్రం ప్రచార కార్యక్రమంలో జరిగిన ఈ దురద ృష్టకర సంఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి మరణించిన విషయం తెలిసిందే. శ్రీతేజ్ మొత్తంగా 4 నెలల 25 రోజుల పాటు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. 15 రోజుల క్రితం ఐసీయూ నుంచి సాధారణ గదికి మార్చినట్లు అతని తండ్రి భాస్కర్ తెలిపారు.

# కాలుష్యం పై సమరం

## పారిశుధ్యం పనులు ముమ్మరం సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప ఆధ్వర్యంలో స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్

**శిరివెళ్ల పల్లె వెలుగు :-** మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప గారు కాలుష్యంపై సమరం చేపట్టారు. పారిశుధ్య నివారణ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమానికి కట్టుబడి ఉంటూ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప ఆయా వీధులలో ఉన్నటువంటి డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం మురికినీరు తొలగించారు. డ్రైనేజీ కాలువలల్లో ప్రవాహానికి అడ్డంకిగా మారిన ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం ప్రక్షాళన దిశగా జెసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఊరికి దూరంగా తరలించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణను ద ృష్టిలో పెట్టుకొని దోమల ఉత్పత్తిని నియంత్రించేందుకు మలేరియా పరాన్న జీవులను గ్రామం నుండి సమూలంగా నిర్మూలించేందుకు పారిశుధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టినట్లు సర్పంచ్ డి హుస్సేన్ పీ గుర్రప్ప తెలియజేశారు. గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో అత్యధిక రికార్డు మెజార్టీతో సర్పంచ్ గా తమను గెలిపించారని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజల అభివ ృద్ధి సంక్షేమము ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా క ృషి చేస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని కుల మతాలకు అతీతంగా ప్రతి వీధిలో ప్రతి వాడలో పారిశుధ్య పనులు చేపడుతున్నామన్నారు. స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ స్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజలందరికీ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత గురించి తమ నుండి తమ ఇంటి నుండే మొదలు కావాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు ఆహ్లాదకర వాతావరణానికి దోహదపడుతున్నట్లు సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. ప్రధాన డ్రైనేజీలతోపాటు నివాసాల ముందు ఉన్నటువంటి లాలీ కాలువలలో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వేస్తే ప్రభుత్వం చట్టపరమైనటువంటి జరిమానాలు విధిస్తుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందరరేగా గ్రామ పంచాయతీ సూచించిన తొట్లల్లో గాని కూడళ్లలో గాని వ్యర్ధ పదార్థాల నిలువలు వేస్తే వాటిని గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బంది సేకరించి గ్రామానికి దూరంగా తరలిస్తున్నామని అన్నారు. డ్రైనేజీ మరియు లాలి కాలువల్లో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వేయకుండా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కోటపాడు గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు ఈ సందరరేగా గ్రామ పెద్దలు వంకదార పెద్ద శుభ సత్యనారాయణ గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్ తదితరుల ఆధ్వర్యంలో అభివ ృద్ధి సంక్షేమానికి క ృషి చేస్తున్నామని పారిశుధ్య నివారణ కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహిస్తూ గ్రామ ప్రజల అభివ ృద్ధి సంక్షేమమే ధ్యేయంగా తాము ముందుకు వెళుతున్నట్లు సర్పంచ్ తెలియజేశారు.



## పండ్ల తోటల పెంపకం పై అవగాహన..




**పల్లె వెలుగు వెలుగోడు :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చిన్నా సన్న కారు అనగా 5 ఎకరాల లోపు రైతులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సబ్సిడీ అందజేస్తుందన్నారు.2025 26 ఆర్థిక సంవత్సరంలో పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలని క్షేత్ర సహాయకులకు టెక్నికల్ అసిస్టెంట్లకు అగ్రికల్చర్ హార్టికల్చర్ అసిస్టెంట్ ల కు ఎంపీడీవో శ్రీ మధుసూదన్ రెడ్డి గారు సూచించారు మామిడి, సపోటా, చిని, జామ, తైవాన్ జామ ,అంజీర, నిమ్మ, నేరేడు డ్రాగన్ ఫ్రూట్, మల్లె సాగు ,గులాబీ సాగు, మునగ, దానిమ్మ,ఆయిలాపామ్ వంటి పంటలకు అవకాశం కలదని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లను, అగ్రికల్చర్/ హార్టికల్చర్ సిబ్బందిని కానీ ఉపాధి హామీ కార్యాలయంలో గాని సంప్రదించవలెనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీవో, ఈసీ ,క్షేత్ర సహాయ సిబ్బంది పాల్గొన్నారు

## పాలకొండలో అడవికి నిప్పు,మంటలను అదుపు చేసిన కడప ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది

**సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 29** కడప రేంజ్ అటవీ శాఖ పరిధి సిద్ధవటం మండలం భాకరాపేట బీట్ పాలకొండ అటవీ ప్రాంతంలో సోమవారం రాత్రి కొంతమంది ఆకతాయిలు అడవికి నిప్పు పెట్టడంతో మంటలను కడప ఫారెస్ట్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో చెట్ల కొమ్మలతో, వాటర్ పంపులు ఉపయోగించి పాలకొండ అటవీ ప్రాంతంలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు ఈ సందరరేగా కడప ఫారెస్ట్ నుంచి అధికారి ప్రసాద్ మంగళవారం మాట్లాడుతూ కడప రేంజ్ పరిధి భాకరాపేట బిట్ పాలకొండ అడవుల్లో కొంతమంది ఆకతాయిలు నిప్పు పెట్టడంతో అటవీ ప్రాంతాల్లో మంటలు ఎగిసిపడుతున్నట్లు సమాచారం రావడంతో అప్రమత్తమై పాలకొండ అటవీ ప్రాంతంలో ఎగిసిపడుతున్న మంటలను చెట్ల కొమ్మలు, వాటర్ పంపులు ఉపయోగించి మంటలను పాలకొండ అటవీ ప్రాంతంలో పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చామని వన్యప్రాణుల సంరక్షణ కొరకై అటవీ ప్రాంతం పచ్చదనంతో ఉండేటట్లు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పాలకొండ అటవీ ప్రాంతమైన కొండ ప్రాంతాల్లో కొండకు నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులు అనుచరించిపోయే ప్రమాదం ఉందని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ కొరకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎఫ్ బి ఓ ఇందిర,, రాజశేఖర్ రాజు భాను కిషోర్, ప్రొడక్షన్ వాచర్లు అటు విశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎర్రగుండ్ల జయప్రకాష్ ఎన్నిక నిజమైన కార్యకర్తకు దక్కిన గౌరవం

## మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఏప్రిల్ 29:** కడప జిల్లా డీసీఎంఎస్ (డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ) చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నేత ఎర్రగుండ్ల జయప్రకాష్ నియమితులవ్వడం జిల్లాలో రాజకీయ వర్గాల్లో హర్షాతిరేకానికి దారితీసింది. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన ఆయనకు ఈ పదవి లభించడం అందరికీ గర్వకారణంగా మారింది. ఈ సందరరేగా మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు స్పందిస్తూ "జయప్రకాష్ మా మిత్రుడు మాత్రమే కాదు, మా సన్నిహిత సహోదరుడు. ఆయన ఎన్నో సంవత్సరాలుగా



ప్రజలతో కలిసి ఉన్నారు. గ్రామీణ స్థాయిలోనే కాదు, జిల్లా స్థాయిలో కూడా విశేష సేవలు అందించారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా ఆయన ఎంపిక కావడం నిజంగా ఎంతో సంతోషకరం. పార్టీకి, రైతులకు, సాధారణ ప్రజలకు ఈ పదవిలో ఆయన ఉండడం ఎంతో మేలు చేకూరుతుంది. కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎర్రగుండ్ల జయప్రకాష్ ఎన్నిక నిజమైన కార్యకర్తకు దక్కిన గౌరవం" అని తెలిపారు.ఎర్రగుండ్ల జయప్రకాష్ యువనాయకుడిగా, సేవా ద ృక్పథంతో ముందుకు సాగిన వ్యక్తి. రాజకీయంగా అనేక పోరాటాల నడుమ ఆయన తనదైన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే మనిషిగా, సమస్య పరిష్కారానికి ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగే వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది అని అన్నారు

## మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భేటీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 29 పల్లె వెలుగు** అమరావతి లోని సచివాలయంలో మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివ ృద్ధి, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భేటీ అయ్యారు. ఈ సందరరేగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చేపట్టవలసిన వివిధ అభివ ృద్ధి పనులకు సంబంధించిన నివేదికను మంత్రికి అందజేశారు. అఖిలప్రియ విజ్ఞప్తిపై మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారు.

# విధులకు హాజరుకాని సచివాలయ ఉద్యోగులకు నోటీసులు జారీ చేస్తాం

## ఎంపీడీవో ఫణి రాజకుమారి

**సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 29** గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ విధులకు దుమ్మా కొట్టడంతో సిబ్బంది లేక కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.సిబ్బంది లేకపోవడంతో వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు చేసేది ఏమీ లేక వెను తిరిగారు.మండలంలోని వంతాటి పల్లె గ్రామ సచివాలయ సిబ్బంది మంగళవారం తమ విధులకు దుమ్మా కొట్టడంతో సచివాలయ ఉద్యోగులు లేక కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.సిబ్బంది ఎవరు లేకపోవడంతో వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు సిబ్బంది లేకపోవడంతో వెను తిరిగారు.

గ్రామ సచివాలయంలో మొత్తం ఉద్యోగులు 12 మంది ఉండగా వీఆర్వో ,ఆరోగ్య కార్యకర్త, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాత్రమే విధులకు హాజరయ్యారు.మిగతా తొమ్మిది మంది ఉద్యోగులు ఉదయం 11 గంటలకు కావస్తున్న విధులకు హాజరు కాలేదు.

ఆ ప్రాంత గ్రామ ప్రజలు మంగళవారం మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా రావడం లేదని ప్రభుత్వం మారిన వీరి ధోరణి మారలేదన్నారు.గత నాలుగు రోజులుగా సచివాలయం చుట్టూ వివిధ సర్టిఫికెట్ల కోసం తిరుగుతున్నామని విధులకు సిబ్బంది సక్రమంగా ఎవరూ రావడంలేదన్నారు.

ఉన్నతాధికారులు సచివాలయాలు తనిఖీ చేయాలన్నారు.ఈ విషయమై ఎంపీడీవో ఫణి రాజకుమారి వివరణ కోరగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగుల వివరాలు సేకరించి నోటీసులు జారీచేసి తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## కిరణంసామాను .తీసుకువస్తానని వెళ్లి వ్యక్తి అద ృశ్యం

### తెనుగు అంజన్న 42



**నాగల్ గిద్ద మండల్/ ఏప్రిల్ /29/ పల్లె వెలుగు** కిరాణా సామాన్లు కొనుగోలు చేసి తీసుకు వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి అద ృశ్యమైన సంఘటన మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది నాగల్ గిద్ద ఎస్సై బి సాయిలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తెనుగు అంజన్న 42 ఈ నెల 28న ఉదయం 10 గంటలకు కిరణం సామాను కొనుగోలు నిమిత్తం నారాయణఖేడ్ కు వెళ్లి సామాను తీసుకువస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడన్నారు దీంతో తిరిగి రాకపోవడంతో బంధువుల వద్ద స్నేహితుల వద్ద ఆర తీసిన అచ్చుకి లభించకపోవడంతో బాధ్యతుడి భార్య సావిత్రి మంగళవారం నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేసిందన్నారు. దీంతో ఎస్సై సాయిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు... అచ్చుకి తెలిసినవారు సెల్ 7 8 9 3 4 9 2 520.... 8712 65 6762 సంప్రదించాలని ఎస్సై సూచించారు

# పహల్గాం సంఘటన పునరావ ృతం కాకూడదు.

## సిపిఎం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న

**కేసముద్రం, ఏప్రిల్ 29 పల్లె వెలుగు :** కాశ్మీర్ లోని పహల్గాం లో ఇటీవల పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి సంఘటనలు పునరావ ృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సిపిఎం కేసముద్రం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో పహల్గాం దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఎం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జమ్ము కాశ్మీర్ లోని పహల్గంలో పర్యాటకులపై దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంవల్ల 28 మంది పర్యాటకులు మ ృతి చెందారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది హేయమైన చర్య అని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని, దేశ సమగ్రత సమైక్యతలను ద ృష్టిలో పెట్టుకుని మతోన్మాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్ర, చందా వెంకన్న, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల కృషితోనే చలో వరంగల్ సభ విజయవంతం ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పీటీసి దాప్య డాక్టర్ విజిత రెడ్డి



నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పీటిసి దాప్యా డాక్టర్ విజితా రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ సభకు తరలివచ్చిన కల్వకుర్తి నియోజకవర్గం ప్రతి కార్యకర్తకు నాయకుడికి హ ృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నానని తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పీటిసి అని అన్నారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని మరో మారు ప్రపంచానికి చాటి విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ వరంగల్ సభను విజయవంతమైందని ఈ సందరరేగా అన్నారు అదేవిధంగా సంతోషం వ్యక్తం చేశారు ఏ సభ అయినా విజయవంతం కావాలంటే కార్యకర్తలు నాయకుల శ్రమ పట్టుదల ప్రధానమని ఎండను సైతం లెక్కచేయకుండా వరంగల్ సభలో పాల్గొనేందుకు తరలివచ్చిన కల్వకుర్తి నియోజకవర్గం లోని కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు ఇదే సూార్తిని భవిష్యత్తులో కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభవన్లో మంత్రి సీతక్కతో భారత్ బచావో సంస్థ ప్రతినిధులు భేటీ





## భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ప్రతినిధులు

**హైదరాబాద్ న్యూస్ టుడే : ఏప్రిల్ 29 (పల్లె వెలుగు )** తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్కను కోరిన ప్రతినిధులు వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తు న్నటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని ఆపరేషన్ కగారును తక్షణం నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొన్న ప్రతినిధులు ఆపరేషన్ కగారు నివారణకు క ృషి చేయాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ప్రతినిధులు

**సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క** ఆదివాసీల ప్రయోజనాల ద ృష్టిలో భాగంగా ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలి శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యం గా ఉండాలి తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగం లోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయి ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయి అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలి బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ

ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నాను ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరా యవద్దు ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తాను ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారు మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సాను కూ లంగా స్పందించాలి రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీతక్క కోరారు

## 25 ఎంపీ స్థానాలకు పరిశీలకులను నియమించిన జగన్

### పార్టీ పునర్ నిర్మాణంపై జగన్ ఫోకస్

### ఇప్పటికే పలు మార్పులు, చేర్పులు

### తాజాగా పార్లమెంటు పరిశీలకుల జాబితా విడుదల చేసిన వైసీపీ హైకమాండ్

వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్ నిర్మాణంపై తీవ్రస్థాయిలో ద ృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా పార్టీలో సంస్థాగతంగా మార్పులు, చేర్పులు, కొత్త నియామకాలు చేపడుతున్నారు. తాజాగా, ఏపీలోని 25 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

# ములుగు జిల్లా ప్రజల ఇంటి ఆడపడుచును విమర్శించడమా? ఖబడ్దార్

**ముసినిపల్లి కుమార్ గౌడ్.**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి**

**కెసిఆర్ ను విమర్శించే స్థాయి సీతక్కకు లేదని మాట్లాడిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి..,**

**రాష్ట్ర మంత్రి సీతక్క ను విమర్శించే స్థాయి నీకు లేదనే విషయం మర్చిపోయావా?**

ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 29( (పల్లె వెలుగు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు, పౌరురాలు ప్రశ్నించవచ్చు అనే మౌలికమైన విషయం కూడా తెలియకుండా ఈమె రాజకీయాలలో ఉండడం మన ములుగు నియోజకవర్గ ప్రజల దౌరాగ్యం అని... ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముసినిపల్లి కుమార్ గౌడ్ ఎద్దేవ చేశారు. చిన్ననాటి నుండే అనేక ప్రజా ఉద్యమాలలో తన ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజల పక్షాన పోరాడిన పోరాట యోధురాలు, ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలనే ఆకాంక్షతో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి తనను నమ్ముకున్న ప్రజల కోసం తన రాష్ట్రం కోసం అహర్నిశలు అలుపెరుగని క ృషి చేస్తూ తన నియోజకవర్గ, రాష్ట్ర ప్రజల యొక్క అభ్యున్నతికై ,సబ్బండ వర్గాల అభివ ృద్ధికై ,మహిళల సాధికారత కొరకై అనునిత్యం పరితపించి పాటుపడి ప్రభుత్వంతో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో మాట్లాడి మెప్పించి ఒప్పించి "ఇందిరా మహిళా శక్తి" లాంటి అనేక పథకాల రూపకల్పనలో క్రియాశీలక పాత్ర పోషిస్తు...,జాతీయ స్థాయిలో ములుగు నియోజకవర్గానికి గుర్తింపు తెచ్చిన జాతీయస్థాయి మహిళా నేత పేదల పెన్నిధి ,బడుగు బలహీన వర్గాల గొంతుక,ములుగు ప్రజల ఇంటి ఆడపడుచు..., రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్కని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మడమే అవుతుంది. కాబట్టి బిబడే నాగజ్యోతి మాజీ జెడ్పీ చైర్మన్ నువ్వు సీతక్క మీద అవాకులు చివకులు మాట్లాడే ముందు తెలంగాణ ఉద్యమ చరిత్ర ఏమిటో తెలుసుకొని మాట్లాడు. టిడిపి పార్టీలో ఉంటూ చంద్రబాబు నాయుడు ని ఎదిరించి తెలంగాణ ఉద్యమ సమయంలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహా నేత సీతక్కని మీరు విమర్శించడమా గతం గుర్తు చేసుకోవాలి. ఉద్యమ చరిత్ర గల వ్యక్తులను విమర్శించేటప్పుడు గత పాలకులు మీ దగ్గరలో ఉన్న వారిని అడిగి తెలుసుకోండి. అని హితవు పలికారు. రాష్ట్ర పరిస్థితి మీద, ములుగు జిల్లా స్థితిగతుల మీద భౌగోళిక పరిస్థితుల మీద, ములుగు నియోజకవర్గ ప్రజల మీద కనీస అవగాహన, ప్రజాసేవపై గుప్పెడంత కూడా ఆసక్తి లేని బడే నాగజ్యోతి లిమహా మహిళా నేత సీతక్క ను విమర్శించడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఒక ప్రతిపక్ష పార్టీ నాయకురాలిగా సహేతుకమైన సద్విమర్శ చేస్తే దానికి సమాధానం ఇస్తాము కానీ పరిపక్వత లేని అనాగరికమైన అన్




పార్లమెంటరీ పదాలతో ఇష్టా రీతిగా మాట్లాడితే మాత్రం పోయినసారి కంటే వచ్చే ఎన్నికలలో ఇంకా తీవ్రమైన అపజయాన్ని మూటగట్టుకుని ప్రజల చేత తీవ్రమైన గుణపాఠం నేర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ఇప్పటికైనా తన స్థాయి ఏంటి తన స్థానం ఏంటి అని తెలుసుకొని మర్యాదగా మాట్లాడితే మంచిదని బిఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.

# దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.



కేసముద్రం, ఏప్రిల్ 29 (పల్లె వెలుగు):సప్పిడి గుట్ట తండాలో మంగళవారం నిర్వహించిన దుర్గమ్మ పండుగ మహోత్సవంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో నియోజకవర్గం లోని గ్రామాలాభివ ృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం క ృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ టీపీసీసీ సభ్యులు దస్రు నాయక్, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు బండారి వెంకన్న, ముదిగిరి సాంబయ్య, మండల నాయకులు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను ఆపాలని రేపు ములుగులో శాంతి ర్యాలీ .




**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 29((పల్లె వెలుగు కర్రెగుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును ఆపాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని ఆదివాసి, దళిత, గిరిజన, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రేపు ములుగులో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దుల్లో గల కర్రెగుట్ట యుద్ధక్షేత్రాన్ని తలపిస్తుందన్నారు. సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయానక వాతావరణంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు సేకరించుకోలేని దీన స్థితిలో, వారికి వారే చనిపోయే స్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన చెందారు. వేలాది సాయిధ పోలీస్ బలిగాలు తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం దాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. అడవి ప్రక ృతి కనీసంపదను అంబానీ ఆధానీలకు అప్పజెప్పే కుట్టల్లో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుంచి పోలీసు బదులు వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులను వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగారును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూచించారు. మావోయిస్టు పార్టీ ఇటీవల కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు ఆపి, తక్షణమే మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకుల, గిరిజన సామాజిక వేదక నాయకులు, ములుగు జిల్లా సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్స్ ఏజన్సీ ఆటో డ్రైవర్ కు విద్యుత్ షాక్..!



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 29(పల్లె వెలుగు మంగపేట మండలంలోని మల్లూరులో మంగళవారం ఓ విద్యుత్ షాక్ ఘటన కలకలం రేపింది. అంగన్వాడీ కేంద్రాలకు వారంలో రెండు సార్లు గుడ్లు సరఫరా చేసే ఏజన్సీకి చెందిన డ్రైవర్ నవీన్ అనే వ్యక్తి ఈ ప్రమాదానికి గురయ్యాడు. హన్మకొండకు చెందిన నవీన్, మల్లూరులోని రెండు అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా చేసిన అనంతరం, తిరుగు ప్రయాణంలో శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయం రోడ్డులో ఆటోను ఆపి మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. వీధి లైట్ల కోసం ఏర్పాటు చేసిన ఎంసీబీ విద్యుత్ లైన్, కంచెకు ఉన్న ఫెన్సింగ్ వైర్కు తగిలి ఉండడంతో నవీన్ విద్యుత్ షాక్కు గురయ్యాడు. దీంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి మంగపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం ఆయన్ను ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. నవీన్ పరిస్థితి ప్రస్తుతం సీరియస్గా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై స్పందించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, గుడ్ల సరఫరాదారుడి పరిస్థితిపై ఆరా తీస్తున్నామని తెలిపారు.

# ఎవరి అదృష్టం వారిది..? డబ్బుంటే ధనవంతుడు, లేకుంటే పేదవాడు.

మంత్రాలయం ఏప్రిల్ 29 (పల్లె వెలుగు ప్రతినిధి) మీకంటే బాగా డబ్బు సంపాదిస్తూ సమాజంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న వారిని చూసి లోలోపలే కుంగిపోకుండి. వారి కంటే నైపుణ్యమున్న నేనెందుకు జీవితంలో ఎదగలేకపోతున్నా, ఎందుకు పేదరికంలోనే ఉండిపోయానని బాధపడే ముందు మీకు ఈఅలవాట్లు ఉన్నాయేమో తెలుసుకోండి. ఎందుకంటే, ఈఅలవాట్లు మిమ్మల్ని ఎప్పుడూ పేద వారిగానే ఉంచుతాయి. కాబట్టి, అవేంటో తెలుసుకుని ఈరోజు నుంచే ఆ చెడు అలవాట్లను వదిలివేయండి. కచ్చితంగా జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధిస్తారు. రోజంతా టీవీ లేదా మొబైల్ ఫోన్ చూడటం. మీరు రోజంతా ఒక చోట ఒంటరిగా కూర్చుంటూ సమయం వ ృథా చేస్తున్నా లేదా ఖాళీ సమయంలో టీవీ లేదా మొబైల్ చూస్తూ గడుపుతున్నా అది మంచి అలవాటు కాదు. ఇలాంటి వ్యక్తుల మనసు స్థిరంగా ఉండదు. ఎప్పటికప్పుడు లక్ష్యాలను మార్చుకుంటూ పనిపై పూర్తి స్థాయిలో ద ృష్టి సారించలేరు. సోమరితనం పెరిగిపోతూ ఉంటుంది. ప్రతి పనిని వాయిదా వేస్తూ పోతారు. ఏపని అంత సులభంగా దొరకదు. అందుకే ఈ అలవాటు డబ్బు సంపాదనకు పెద్ద అడ్డంకిగా మారుతుంది.అభిరుచులు మీకు ఏవిధమైన అభిరుచి లేకపోతే జీవితం నిరాశా నిస్ప ృహలతో ఉన్నట్టే అనిపిస్తుంది. ఏకాగ్రత తగ్గి ప్రతి విషయాన్ని తక్కువగా అంచనా వేస్తారు. పరిపక్వత లేని ఆలోచనల వల్ల ఏది ఎంచుకోవాలో సరిగా తెలియదు. ఈ అలవాటు మిమ్మల్ని పేదవాడిని చేస్తుంది. ఏదైనా హాబీ ఉంటే దానికోసం మీకు తెలియకుండానే కష్టపడతారు. కాబట్టి ఆ రంగానికి సంబంధించిన చాలా విషయాల్లో మీకు పరిజ్ఞానం ఉంటుంది. ఈ మధ్య చాలామంది కేవలం వారి అభిరుచుల వల్లే డబ్బు సంపాదిస్తున్నారు. కంఫర్ట్ జోన్ పని విషయంలో రిస్క్ తీసుకున్నప్పుడే లక్ష్యాన్ని అందుకునేందుకు కొత్త ఆలోచనలు చేస్తారు. ఎల్లప్పుడూ కంఫర్ట్ జోన్లోనే ఉండేవారు ప్రయత్నలోపం వల్ల వెనకబడిపోతారు. ఈ అలవాటు మీ కెరీర్ వ ృద్ధిని అడ్డుకుంటుంది. దీనివల్ల ఎక్కువ డబ్బు సంపాదించే అవకాశాలు కోల్పోతారు. ఆసక్తి పని చేయాలనే, అభిరుచి లేకపోతే కొత్త విషయాలను నేర్చుకునేందుకు మీ మెదడు సిద్ధంగా ఉండదు. ఇనుము వాడకుండా పక్కన పడేస్తే తుప్పు పట్టినట్టే మెదడు కూడా పదును పెట్టకపోతే మొద్దుబారి పోతుంది. ఫిట్నెస్, ఫైనాన్స్, ఫ్యామిలీ, కెరీర్ గురించి ప్రణాళికలు వేసుకోకుండా ముందుకు వెళ్తే జీవితం అగమ్యగోచరంగా తయారు అవుతుంది. సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించు కోవడం చేతకాక చతికిల పడతారు. కాబట్టి, కొత్త విషయాలు, వ్యక్తుల, అభిరుచుల పట్ల ఆసక్తి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులను నిందించడం మీరు చేసే ప్రతి తప్పుకు ఇతరులను నిందించే అలవాటు మిమ్మల్ని జీవితంలో ముందుకు సాగనివ్వదు. ఎందుకంటే మీరు తప్పులను సరిదిద్దుకునే బదులు ఇతరులను నిందించడంలో నిమగ్నం అవుతారు. తద్వారా మిమ్మల్ని మీరు మెరుగు పరుచుకోలేరు. జీవితంలో ఏమి సాధించలేరు.

# అబ్బీపురం గ్రామంలో వైభవంగా పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవ వేడుకలు

**భక్తజన సందోహంతో గ్రామ మంతా సందడి వాతావరణం**



మహానంది ఏప్రిల్ 29 (పల్లె వెలుగు :- మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి నెల్లూరు బ ృందం వారిచే కోలాటం ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.పెద్దమ్మ తల్లి దేవర సందఠరేగా గ్రామమంతా భక్తజన సందోహంతో సందడి వాతావరణం నెలకొంది.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి బందోబస్తు పర్యవేక్షించారు.



# హిందూమతంలోని ముఖ్యమైన దేవుళ్లలో శివుడు ఒకరు.

**-ఎక్కువగా లింగం రూపంలోనే పూజిస్తారు.**

**-లింగం అనేది స ృష్టి శక్తికి, అనంతత్వానికి చిహ్నం.**

మంత్రాలయం ఏప్రిల్ 29 (పల్లె వెలుగు ప్రతినిధి) శివుడుకి అనేక రూపాలు,పేర్లు ఉన్నాయి. ఒక్కోరూపం ఒక్కో శక్తిని, లక్షణాన్ని సూచిస్తుంది. అయితే శివుడి 5 రూపాలు, వాటి ప్రాముఖ్యత గురించి ఇప్పుడు చూద్దాం

పశుపతినాథ్:-పశుపతినాథ్ రూపం శివుని సర్వశక్తి మత్వానికి, కరుణకు, జీవుల పట్ల ఆయనకున్న ప్రేమకు చిహ్నం. శివుడి ఈ రూపం అన్ని జీవుల పట్ల దయను చూపుతుంది. ఈ రూపంలో శివుడికి 5 ముఖాలు ఉంటాయి,ఇవి వివిధ దిక్కులను చూస్తూ ఉంటాయి. శివుడి ఈ 5 ముఖాలను సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన అని అంటారు. నేపాల్ రాజధాని ఖట్మండులో ప్రసిద్ధ పశుపతినాథ్ ఆలమం ఉంది. ఇక్కడ శివుడిని దర్శించు కోవడం ఎంతో పుణ్యప్రదంగా భావిస్తారు.

అర్ధనారీశ్వరుడు:-ఈరూపంలో శివుడు సగం స్త్రీ, సగం పురుషుడిగా కనిపిస్తాడు. ఈరూపం పురుషులు,స్త్రీ ఇద్దరూ సమానమేనని,ఒకరు లేకుండా మరొకరు సంపూర?ం కాదని తెలియజేస్తుంది. అర్ధనారీశ్వరుడి రూపం స ృష్టి మూలాన్ని కూడా సూచిస్తుంది. స్త్రీ పురుషుల కలయిక ద్వారానే జీవితం ఉదవేస్తుంది. అర్ధనారీశ్వరుడిని పూజించడం ద్వారా భక్తులు సమతుల్యత, సంపూర?త, ఏకత్వం భావనను పొందుతారు.

దక్షిణామూర్తి:-దక్షిణామూర్తి శివుడి మరో రూపం. దక్షిణ అంటే దక్షిణం వైపు,మూర్తి అంటే రూపం అని అర్థం. ఈరూపంలో శివుడు దక్షిణ దిక్కుకు తిరిగి కూర్చుని జ్ఞానాన్ని బోధిస్తున్న గురువుగా దర్శనమిస్తాడు. దక్షిణామూర్తి రూపం జ్ఞానానికి, మౌనానికి, గురుత్వానికి చిహ్నం. ఈరూపానికి అనేక ప్రాముఖ్యతలు ఉన్నాయి. దక్షిణామూర్తిని ఆది గురువుగా భావిస్తారు..అంటే మొదటి గురువు. ఆయన మౌనంగానే తన శిష్యులకు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశిస్తాడు. దక్షిణామూర్తిని ఆరాధించడం ద్వారా అజ్ఞానం తొలగిపోయి సత్య జ్ఞానం లభిస్తుందని నమ్ముతారు.

కాలభైరవ:-కాల అంటే సమయం,భైరవుడ అంటే భయంకరమైనవాడు. కాలభైరవుడు అంటే కాలాన్ని శాసించేవాడని అర్థం,అంటే సమయానికి అతీతమైన వాడు. శివుడి అత్యంత ఉగ్ర రూపాల్లో ఇది ఒకటి. శివుడి ఈ రూపంలో శివుడు ఉగ్రమైన ముఖంతో పెద్ద కోరలతో మెరిసే కళ్లతో కనిపిస్తాడు. నగ్నంగా లేదా పులి చర్మం ధరించి పుర్రెల దండను మెడలో వేసుకొని ఉంటారు. ఆయన చేతుల్లో భయంకరమైన ఆయుధాలైన త్రిశూలం,ఖడ్గం,ఒక తెగిన తల ఉంటాయి. శివుడి ఈరూపం ప్రజలు తమ ఉనికి ఉద్దేశ్యాన్ని,ఆధ్యాత్మిక అభివ ృద్ధిపై ద ృష్టి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోడానికి ప్రోత్సహిస్తుంది. జీవితంలో లోతైన కోణాలను అర్థం చేసుకోవడవ, భయాన్ని జయించడం కాలభైరవుడిని పూజించడం ద్వారా ఈజీ అవుతుంది.



నటరాజ:-నటరాజ రూపం శివుడి ఒక ముఖ్యమైన,ప్రసిద్ధ రూపం. ఈరూపంలో శివుడు విశ్వ న ృత్యకారుడిగా ఉంటాడు. ఆయన న ృత్యం స ృష్టి,స్థితి,లయ అనే విశ్వంలోని నిరంతర ప్రక్రియను సూచిస్తుంది. మనం అజా?న్ని జయించి భయం లేకుండా,మోక్ష మార్గం వైపు సాగాలని నటరాజు మనకు సూర్తేనిస్తాడు. నటరాజుని ఆరాధించడం ద్వారా మనం విశ్వ రహస్యాలను అర్థం చేసుకోవచ్చు,ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిని చేరుకోవచ్చు.

నటరాజ రూపంలో శివుడు తన కుడి పాదం కింద అపస్మార అనే రాక్షసుడిని తొక్కిపెట్టి ఉంటాడు. అయితే అపస్మారను రాక్షసుడిగా కాకుండా అజా?నం, అహంకారం, మరపునకు ప్రతీకగా భావిస్తారు. నటరాజు తన పాదంతో అపస్మారను అణిచి ఉంచడం జా?నం అజా?నాన్ని జయిస్తుందని, ఆధ్యాత్మిక మార్గంలో అహంకారాన్ని అధిగ మించాలని సూచిస్తుంది. అయితే శివడు అపస్మారను పూర్తిగా నాశనం చేయడు. ఎందుకంటే అజా?నం, జా?నం అనేవి విశ్వంలో బ్యాలెన్స్ గా ఉండాలని నమ్ముతారు, శివుడు అపస్మారను శాశ్వతంగా తననియంత్రణలో ఉంచుకుంటాడు, తద్వారా జా?నం ఎల్లప్పుడూ అజా?నంపై ఆధిపత్యం చెలాయిస్తుంది.

# గడివేముల మూల పెద్దమ్మ అమ్మ వారి తాత్కాలిక హుండీ లెక్కింపు..



(పల్లె వెలుగు గడివేముల.. నంద్యాల జిల్లా గడివేముల మండలంలో వెలసిన శ్రీ శ్రీ పెద్దమ్మ ఉగాది పండుగ తర్వాత నిర్వహించే ప్రతి మంగళవారంలో భాగంగా ఈరోజు 4 చివరి మంగళవారం రోజు కావడంతో అమ్మవారి ఆలయంలో ఆ భక్తులు సమర్పించిన కానుకలను తాత్కాలిక హుండీ కార్యక్రమం లెక్కింపు చేపట్టారు ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి వచ్చిన మొత్తం 39098 రూపాల ఆలయం మరియు అమ్మవారి ప్రత్యేక చందాల ద్వారా 10200, సేవ టికెట్ల ద్వారా వచ్చిన రూపాయలు10510, ఆలయానికి వచ్చిన మొత్తం 59448 రూపాయలు అదే వచ్చిందని ఆలయ పరిరక్షణ అధికారి నాగ ప్రసాద్, ఆలయ ఈవో రామలింగారెడ్డి, తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి, రామ సుబ్బయ్య అర్చకులు భక్తులు పాల్గొన్నారు..

# పాండవులకు సూర్యభగనాడు ప్రసాదించిన అక్షయపాత్ర ఉప్పుడు ఎక్కడుంది

**మంత్రాలయం ఏప్రిల్29 పల్లె వెలుగు (ప్రతినిధి)** పురాణాల్లో ఉన్న సమాచారం ప్రకారం మహాభారతంలో మాయా జూదంలో ఓడిపోయిన పాండవులు వనవాసానికి బయలుదేరారు. వద్దని వారించినా తమను అనుసరించిన పండితులను ఎలా పోషించాలా అని ఆలోచనలో పడ్డారు పాండవులు. అప్పుడు సూర్య భగవానుడిని ప్రార్థించాడు ధర్మరాజు. అప్పుడు ప్రత్యక్షమై సూర్యభగవానుడు అక్షయపాత్ర ప్రసాదించాడు. ఈపాత్రపై మూతపెట్టి ప్రత్యక్షదైవాన్ని ప్రార్థిస్తే ఎంతమందికి అయినా సరిపడా భోజనం సిద్ధం అవుతుంది. ఆపాత్రకు ఉన్న శక్తి అలాంటిది.

వనవాసంలో ఉన్నప్పుడు ధర్మరాజుకి సూర్యుడు ప్రసాదించిన అక్షయపాత్ర కురుక్షేత్ర సంగ్రామం తర్వాత ఏమైంది? వనవాసం తర్వాత అక్షయ పాత్ర గురించి ఎక్కడా ప్రస్తావన లేదెందుకు?


**ఇప్పటికీ అక్షయపాత్ర ఉందా? ఉంటే ఎక్కడుంది?**

ఉడిపి శ్రీకష?మఠంలో అక్షయపాత్ర ఉందనే ప్రచారంలో నిజమెంత...? ద్వైతసిద్ధాంతాన్ని ప్రతిపాదించిన త్రిమతా చార్యులలో ఒకరైన శ్రీమధ్వాచార్యులు ఉడిపిలో శ్రీక ృష?డి విగ్రహాన్ని ప్రతిష్టించారు ( ఉడిపిలో క ృష?డి విగ్రహం స్వయంగా రుక్మిణి చెక్కించినదట). ఉడిపిలో శ్రీక ృష?డి విగ్రహాన్ని ప్రతిష్టించిన తర్వాత ఇక్కడ నిరంతరం అన్నదానం చేయమని చెప్పి శ్రీ మధ్వాచార్యులు అక్షయపాత్ర ఇచ్చారని చెబుతారు. ఆ తర్వాత కాలంలో ఉడిపిలో మొత్తం 8 మఠాలు ఏర్పడ్డాయి. రెండేళ్లకోసారి ఓ మఠం ఆలయ బాధ్యతలు స్వీకరిస్తుంది. ఆ సమయంలో పాత్ర చేతులు మారుతుంది. మధ్వాచార్యులకు అక్షయ పాత్ర ఎలా వచ్చిందో వివరిస్తూ మరో కథప్రచారంలో ఉంది. గత జన్మలో భీముడే ఇప్పుడు మధ్వాచార్యుడిగా జన్మించాడని చెబుతారు. అందుకు సాక్ష్యంగా ఎన్నో సంఘటనలు పురాణాల్లో ఉన్నాయి. ఓసారి మధ్వాచార్యులు తన శిష్యులతో కలసి కురుక్షేత్రం జరిగిన ప్రదేశానికివెళ్లినప్పుడు తాను యుద్ధం చేసిన ప్రదేశం ఇదే అని చెప్పారట. అంతేకాదు ఇక్కడ తవ్వి చూడండి నాగద ఉంటుందని కూడా అన్నారట. వెంటనే శిష్యులు ఆ ప్రదేశాన్ని తవ్వి చూడగా నిజంగానే భీముడి గద కనిపించింది.

అక్షయపాత్ర గురించి అడిగితే మధ్వాచార్యుడి గతజన్మ గురించి ఎందుకు అనే సందేహం వచ్చిందా? సూర్యుడు ప్రసాదించిన అక్షయపాత్ర పాండవులు వనవాసం సమయంలో భీముడు, ద్రౌపది అధీనంలో ఉండేది. మహాభారంతో జరిగిన ఎన్నో సంఘటనల గురించి చెప్పిన మధ్వాచార్యులు.అక్షయపాత్ర గురించి కూడా చెప్పి ఉండొచ్చనే ప్రచారం ఉందియ అయితే అప్పట్లో సూర్య భగవానుడు ధర్మరాజుకి ఇచ్చిన అక్షయపాత్ర - ఉడిపి పీఠంలో ఉండే అక్షయపాత్ర ఒకటికాదు. ఎందుకంటే? ఉడిపి మఠంలో ఉన్న అక్షయపాత్రపై దేవనాగరి లిపిలో నాధిపతయేనమః అనే అక్షరాలు కనిపిస్తాయి. అంటే అది ఈయుగానికి సంబంధించినది అని అర్థం. మరి అసలు అక్షయపాత్ర ఏమైంది? నీతపమునకు మెచ్చితి, నీవరణ్యంబున నుండగల పంద్రెండేండ్లును వన్యఫల మూలశాకంబులు నీమహానసంబున ద్రుపద రాజపుత్రిచేత సాధితంబు లైయక్షయంబులైన చతుర్విధాహారంబులగు నని యొక్క తామ్రస్థాలి యిచ్చి, వరం బిచ్చి వనజహితుం దంతర్హితుండైన ఇది మహభారతంలో ఉన్న శ్లోకం దీని అర్థం ఏంటంటే..

తామ్రస్థాలి అంటే రాగి పాత్ర సూర్యుడు ఇచ్చిన ఈ అక్షయ పాత్ర అరణ్యవాసంలో ఉపయోగపడుతుందని చెప్పాడు. అంటే దాని శక్తి పాండవులు అరణ్యవాసంలో ఉన్న 12 ఏళ్లు మాత్రమే. ఆతర్వాత అక్షయపాత్ర శక్తి తగ్గిపోతుంది. పైగా పాండవులకు సూర్యుడు ప్రసాదించింది రాగిపాత్ర. ఉడిపిలో ఉన్నది చెక్కపాత్ర. అంటే ఈ రెండు ఒకటి కాదు.

అక్షయపాత్రలు ఎన్నైనా ఉండొచ్చా? యుగానికో అక్షయ పాత్ర ఉంటుందా? అక్షయ పాత్ర అంటే అదో గిన్నె కాదు ఓ శక్తి. దేనికైనా అక్షయం అయ్యే శక్తి ఉందంటే అది అక్షయపాత్ర అవుతుంది. మహనీయులు తమ తపోశక్తిని ధారపోసి ఆ శక్తిని అందిస్తారు. మధ్వాచార్యులు కూడా ఉడిపిలో ఇచ్చిన అక్షయ పాత్రను ఇలాగే తయారు చేసి ఉండొచ్చేమో అంటున్నారు పండితులు. ఏదేమైనా



మధ్వాచార్యులు ఇచ్చిన ఉద్దేశం ఉడిపిలో నెరవేరుతోంది. ఇప్పటికీ నిరంతరం అన్నదానం జరుగుతూనే ఉంది. ఈ పాత్రను మఠంలో ఉంచి ధాన్యం నింపి పూజిస్తారు. పూజ పూర్తైన తర్వాత ఆపాత్రపై ఉన్న గరిటె తీసుకొచ్చి చేసిన వంటలపై తాకిస్తారు. అప్పుడు వడ్డన ప్రారంభిస్తారు. ఎంత మంది భక్తులు వచ్చినా భోజనం సరిపోవడం లేదనే మాటే లేదు..అదంతా అక్షయ పాత్ర మహిమే అంటారంతా. ఆధ్యాత్మిక గ్రంధాల్లో పేర్కొన్న వివరాలు ఆధారంగా రాసిన కథనం ఇది. దీనిని ఎంతవరకూ విశ్వశించాలి అనేది పూర్తిగా మీ వ్యక్తిగతం..

# బాచిపల్లికు టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్



**ఆళ్లగడ్డప్రతినిధి ఏప్రిల్ 29 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం బాచిపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రాటాల ప్రసాద్ పెద్దమ్మ తల్లి ముక్కుబడి కి ఆహ్వానం మేరకు ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ మంగళవారం నాడు బాచుపల్లి గ్రామానికి చేరుకున్న ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు ఘన స్వాగతం పలికారు గ్రామంలో టిడిపి నాయకులను కార్యకర్తలను పేరుపేరునా పలకరించారు. అనంతరం రాటాల ప్రసాద్ గ ృహానికి చేరుకొని కుటుంబ సభ్యులందరినీ ఆత్మీయంగా పలకరించారు అనంతరం గ్రామ టిడిపి నాయకులందరూ టిడిపి నాయకుడు భార్గవరామును కలిశారు.



# భూదాన్ లాండ్ స్కాం..




భూదాన్ భూముల వ్యవహారంపై ఈడీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మనీలాండరింగ్ వ్యవహారంలో హైదరాబాద్‌లోని ఐదు చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయడంపై విచారణ చేస్తున్నామని స్పష్టం చేసింది. ఆ ప్రకటనలో.. ' నకిలీ పత్రాలు స ృష్టించి ప్రభుత్వ రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడంపై ప్రైవేట్ వ్యక్తులు, ప్రభుత్వ అధికారులపై .. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నాం. మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో ఉన్న భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తించాము. ఖాదర్ ఉన్నిసా పూర్వీకుల ఆస్తిగా చెప్పి రెవెన్యూ రికార్డులను మోసపూరితంగా మార్చేశారు. కొంత మంది దళారులతో కలిసి భూమిని వివిధ సంస్థలకు విక్రయించారు. ఈ మధ్యవర్తులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు అమ్మకాలు చేశారు. అందుకోసం నకిలీ పత్రాలను స ృష్టించి, భూ రెవెన్యూ రికార్డులను మార్చినట్లు విచారణలో తేలింది. నిషేధిత జాబితా నుండి పేర్కొన్న భూమిని డి-నోటిఫై చేయడంతో పాటు కొన్ని ప్రైవేట్ పార్టీలకు విక్రయించారు. ఖాదేరునిస్సా, మహమ్మద్.. మునావర్ ఖాన్, మహమ్మద్.. లతీఫ్ షరానే, మహమ్మద్.. అక్తర్ షరానే, మహమ్మద్.. సుకూర్‌లు ప్రభుత్వ భూమిని మోసపూరితంగా అమ్మకాలు, కొనుగోలు చేసిన పత్రాలు సీజ్ చేశాము. 23 లక్షల రూపాయల నగదు, విదేశీ కరెన్సీ 12000 దిర్హామ్ సీజ్ చేశాము. మహమ్మద్ ఫామ్‌హౌస్లో 45 కార్లు స్వాధీనం చేసుకున్నాము. ఈ కేసుకు సంబంధించి ఇంకా విచారణ కొనసాగుతుంది' అని అన్నారు.

# 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదల..



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణలో 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. రేపు అంటే బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం 1.00 గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. రవీంద్రభారతీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షలు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది. దీంతో ఈ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.

**ఇకపై మార్కుల మెమోలు ఇలా..** ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నారని విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కుతోపాటు మొత్తం మార్కులు,గ్రేడ్‌ను పొందుపరచనున్నారు.

# రసాభాసగా కాంగ్రెస్ సమావేశం

**- గలాటకు దారితీసిన పురుమల్ల వ్యాఖ్యలు**
**- వేదికపైనే నేతల తోపులాట**
**- ఏఐసీసీ కార్యదర్శి సహనానికి పరీక్ష**

కాంగ్రెస్ జిల్లా సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం రసాభాసగా మారింది. కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు సమావేశంలో తీవ్ర గందరగోళానికి దారితీశాయి. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎంపీ విశ్వనాథన్ పెరుమాళ్, జిల్లా పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, పి రఘునాథ్‌రెడ్డి సమక్షంలోనే పురుమల్ల శ్రీనివాస్ తాము నామినేటెడ్ పదవుల విషయంలో ఏ ప్రతిపాదనలు టీపీసీసీకి పంపించినా ఒక దుర్మార్గుడు అడ్డుకుంటున్నాడని అన్నారు. ఇప్పటికీ నాలుగైదు ప్రతిపాదనలకు అదేగతి పట్టిందని ఆయన చేసిన వ్యాఖ్యలు సమావేశంలో ఒకరినొకరు తోసేసుకునే స్థాయికి వెళ్లి ఏఐసీసీ కార్యదర్శి సహనానికి పరీక్ష పెట్టాయి. **ఒకరినొకరు నెట్టుకున్న నేతలు** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శితోపాటు జిల్లా పరిశీలకులు హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ పార్టీకి కార్యకర్తలే దేవుళ్లని, అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడంతో వారిలో అసంత ృప్తి పెరిగిపోతున్నదని అన్నారు. తాను కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ పదవికి వైద్యుల అంజన్‌కుమార్ పేరును ప్రతిపాదిస్తూ మరికొందరిని సభ్యులుగా సూచిస్తూ టీపీసీసీకి పంపించిన ఒక దుర్మార్గుడు హైదరాబాద్‌లో అడ్డుకున్నాడని, ఇలాగే నాలుగైదు ప్రతిపాదనలకు కూడా ఆపేశారని ఆరోపించారు. గతంలో కూడా పురుమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్దేశిస్తూ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర గందరగోళానికి దారితీశాయి. ప్రస్తుతం కూడా ఆయన మంత్రిని టార్గెట్ చేస్తూ మాట్లాడారని భావించిన ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బోనాల శ్రీనివాస్ తదితరులు పురుమల్లను అడ్డుకుంటూ ఆ దుర్మార్గుడెవరో ప్రకటించాలని



డిమాండ్ చేశారు. ఒక దశలో వేదికపైనే ఒకరినొకరు తోసుకుంటూ తీవ్ర గందరగోళ పరిస్థితిని స ృష్టించడంతో డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి వారందరిని స్టేజీ కిందకు నెట్టేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అరగంట సేపు సమావేశాన్ని నిలిపివేసి ఆ తర్వాత కొనసాగించాల్సి వచ్చింది. పురుమల్ల శ్రీనివాస్ తన ప్రతిపాదనలను మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నాడని గతంలో కూడా మాట్లాడిన నేపథ్యంలోనే మంత్రి వర్గీయులు పురుమల్ల మాట్లాడుతుండగా అడ్డు తగిలారు

**పార్టీ తీరుపై అసంత ృప్తి** ఆ తర్వాత మాట్లాడిన వారంతా అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పని చేస్తూ వచ్చి పార్టీని ప్రజల్లో బతికిస్తూ వచ్చినవారికి అవకాశాలు ఇవ్వడం లేదని, పార్టీ అధికారంలోకి రాగానే ఇతర పార్టీల నుంచి వచ్చిన పారాచూట్ నేతలు లాబీలు చేసి పదవులు పొందుతున్నారని ఆక్షేపించారు. వక్తలందరూ పార్టీ వ్యవహరిస్తున్న తీరును దుయ్యబడుతూనే పురుమల్ల శ్రీనివాస్ లైన్‌లోనే మాట్లాడారు. పురుమల్ల మాత్రం గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వ్యతిరేకంగా బాహాటంగానే మాట్లాడి ప్రత్యేక సమావేశాన్ని డీసీసీ కార్యాలయంలోనే నిర్వహించారు. ఆ సందర్భంలోనే ఆయన మాట్లాడిన మాటలు పార్టీలో కలకలం రేకెత్తించాయి. కొందరు కాంగ్రెస్ నాయకులు దీనిపై పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేయగా, క్రమశిక్షణ కమిటీ ఆయను షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దానికి పురమల్ల జవాబు కూడా ఇచ్చారు. ఆ వివాదానికి అప్పుడు తెరపడింది. మళ్లీ ఇప్పుడు ఆయన దుర్మార్గుడు అని చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా మంత్రినుద్దేశించే అనే భావనకు వచ్చిన కొందరు సంస్థాగత నిర్మాణ సమావేశాన్ని రసాభాసాగా మార్చారు. దీంతో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పార్టీ లైన్ తప్పిన వారిని ఉపేక్షించేది లేదు, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించే పరిస్థితి ఏర్పడింది.

**పోటాపోటీగా నినాదాలు** సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ జిందాబాద్ అని ఆయన వర్గీయులు, పురుమల్ల జిందాబాద్ అంటూ ఈయన వర్గీయులు నినాదాలు చేసుకుంటూ వెళ్లడం కూడా ఈ సందర్భంగా చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదమెలా ఉన్నా కాంగ్రెస్ పార్టీలో ద్వితీయశ్రేణి నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర అసంత ృప్తిగా ఉన్నారని, నామినేటెడ్ పదవులు భర్తీ చేయకపోవడంపై అసహనానికి గురవుతున్నారని వెల్లడైంది. కరీంనగర్ నియోజకవర్గంలో పార్టీ నాయకులను, శ్రేణులను సమన్వయ పరిచేవారు లేరనే అభిప్రాయం వ్యక్తమయింది.

# పర్యాటక కేంద్రంగా కంభం చెరువు

**ఏడాదిలోగా అభివ ృద్ధి పనులు**
**సీఎం, డిప్యూటీ సీఎం చొరవతో**
**టూరిజం అధికారితో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి**

**కంభం, ఏప్రిల్ 29**: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో ఏడాదిలోగా చారిత్రాత్మక కంభం చెరువు పర్యాటక కేంద్రంగా మారనున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా టూరిజం శాఖ అధికారి అద్దంకి రమ్యతో కలిసి కంభం చెరువును పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కంభం చెరువును పర్యాటక కేంద్రంగా చేయాలని దశాబ్దాలనాటి ఈప్రాంత ప్రజల కోరిక నెరవేరనున్నదని తెలిపారు. తాను ఇటీవల ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని కలిసి మాట్లాడగా ఆసియా ఖండంలోనే 2వ అతిపెద్ద చెరువు అయిన కంభం చెరువును పర్యాటక కేంద్రంగా చేయాలని కోరడంతో వారు స్పందించి ఆదిశగా చెరువును పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం జిల్లా టూరిజం అధికారి రమ్య కంభం చెరువును పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. కంభం చెరువును అభివ ృద్ధి చేయాలని తాను అసెంబ్లీలో, ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించుకోగా దానిని పరిగణలోకి తీసుకొని కంభం చెరువును పర్యాటక కేంద్రంగా అభివ ృద్ధి చేసేందుకు ముందడుగు వేసిందన్నారు. చెరువుకు సంబంధించిన వివరాలను అధికారికి తెలియజేశానని, బోటింగ్ ద్వారా చెరువును పరిశీలించినట్లు తెలిపారు. ఏడాదిన్నరలోగా కంభం చెరువును అభివ ృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా టూరిజంశాఖ అధికారి రమ్య మాట్లాడుతూ కంభం చెరువును త్వరితగతిన అభివ ృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తామని, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి క ృషి ఫలితంగా తొలి అడుగు పడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఇరిగేషన్ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com